@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
సోమవారం
07 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
www.mivaartanews.com
TGBIL/25/A0512
సంపుటి : 02
సంచిక :67
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

# వాడీవేడిగా అసెంబ్లీ



- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
- రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం!
- సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ఉభయసభలు మొదలవుతాయి. ఇప్పటికే సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసు యంత్రాంగంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేట్లు చర్యలు తీసుకుంది. ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు ఉన్నాయి . ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలు, సాగునీరు, రైతు సమస్యలు వంటి అంశాలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్షాలు - మిగతా10లో

## కుప్పకూలిన హాస్టల్ భవనం

- ఐదుగురు మృతి- శిథిలాల కింద పలువురు-
- అమిత్ షా గోవా పర్యటన రద్దు
- ఢిల్లీ ఆర్‌కేపురంలోని సత్యనికేతన్ ప్రాంతంలో కూలిన హాస్టల్ భవనం
- సహాయ చర్యల్లో పాల్గొన్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, డీడీఎంఏ, ఎన్‌డీఆర్ఎఫ్





## ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

- భారత్ అధికారిక పటాల ప్రకారమే ఉండాలి
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను భారత అధికారిక పటం ప్రకారమే చూపాలని భారత్ స్పష్టీకరణ
- తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడి

### బీఆర్ఎస్ నాయకత్వం

## దిశానిర్దేశం కోల్పోయింది



- ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి
- బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ

## పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

- డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం
- 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యం!
- "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



### వికసిత్ భారత్ లక్ష్య సాధనకు

## ఐక్యత అవసరం

- హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'.. ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు
- అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి
- సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు



హైదరాబాద్

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఆవిష్కరించారు. శాంతి, అహింస అనే గొప్ప సందేశాన్ని సమాజంలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కట్టడం ఆవిష్కరణ కాదని, శాంతి, అహింస వంటి కాలాతీతమైన సిద్ధాంతాలను పరిరక్షించి, భవిష్యత్ తరాలకు అందించే గొప్ప ప్రయత్నమని స్పష్టం చేశారు. - మిగతా10లో



## విద్యార్థుల గొంతు వినండి

- లేదంటే 'ఛత్రో కీ గూంజ్' తీవ్రమవుతుంది: రాహుల్
- మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థుల నిరసనలపై రాహుల్ గాంధీ స్పందన
- పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- ఎంపీఎస్‌సీ విశ్వసనీయతను దెబ్బతీశారంటూ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణ

# ఉభయసభల్లో ఎండగట్టాలి

- కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన
- ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలి
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్
- ఎర్రవల్లిలో మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం
- హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్ అని మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కేసీఆర్ అధ్యక్షతన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఆ పార్టీ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ నేతలతో ఆయన చర్చించారు. బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.
కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై ఉద్ధృతమైన పోరాటం చేయాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ సూచించారు. ఉద్దేశపూర్వకంగా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం గోస పెడుతోందని, రాజకీయాల కోసం అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారని విమర్శించారు. ప్రాజెక్టుల పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల దగ్గరకు వెళ్దామని అన్నారు. అసెంబ్లీ, - మిగతా10లో



## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

- అందనంత దూరంలో మీరు
- అందుకే ప్రచారాలు అవసరం
- మోదీపై ఖర్గే విమర్శలు
- ప్రధాని మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్

# సంపాదకీయం

## హిందువుల ఐక్యతే వీహెచ్‌పీ లక్ష్యం

హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలనే మహోన్నత సంకల్పంతో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆవిర్భవించింది. శ్రీకృష్ణ జన్మాష్టమి పవిత్ర పర్వదినంతో ముడిపడి ఉన్న విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి హిందువులోనూ ధర్మచైతన్యాన్ని మేల్కొలిపే సందర్భం. ధర్మం కోసం నిలబడటం, సమాజాన్ని సంఘటితం చేయడం, బలహీనులకు అండగా నిలవడం, సత్యాన్ని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అనే స్ఫూర్తిని ఈ ఆవిర్భావ దినోత్సవం మనకు గుర్తుచేస్తున్నది. 1964లో ముంబైలో సాధుసంతులు, ధార్మిక పెద్దలు, సామాజిక నాయకులు కలిసి విశ్వహిందూ పరిషత్‌కు పురుడుపోశారు. భిన్నమైన మఠాలు, పీఠాలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక సంస్థలు, సాధుసంతులను ఒకే వేదికపైకి తీసుకురావడం వెనుక ఉన్న ఆలోచన అత్యంత విశాలమైనది. దేశంలోని హిందువులందరినీ ఒకే సంప్రదాయంలోకి తీసుకురావడం కాదు.. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ 'మనమంతా హిందూ సమాజానికి చెందినవారమే' అనే ఆత్మీయ భావనను బలపరచడం విశ్వహిందూ పరిషత్ ప్రధాన లక్ష్యం. సాధుసంతుల మార్గదర్శకత్వం, సమాజంలోని వివిధ వర్గాల సహకారం, కార్యకర్తల అంకితభావంతో వీహెచ్‌పీ తన ప్రస్థానాన్ని విస్తరించుకుంటూ వస్తోంది. హిందూ సమాజ చైతన్య ప్రస్థానంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి ఉద్యమం ముఖ్యమైన ఘట్టం. శ్రీరామ జన్మభూమిలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మించాలనే ఆకాంక్షను దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖపాత్ర పోషించింది. దీర్ఘకాలిక న్యాయ, సామాజిక, ప్రజా ప్రక్రియల అనంతరం అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం సాకారం కావడం కోట్లాది హిందువుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. విశ్వహిందూ పరిషత్ దశాబ్దాలుగా సేవ, సంస్కారం, సమరసత, ధర్మజాగరణ, గోరక్షణ, దేవాలయ పరిరక్షణ, సామాజిక చైతన్యం వంటి అనేక రంగాల్లో పనిచేస్తోంది. సమాజంలో అవసరమైన వర్గాలకు విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు అందించడం, గిరిజన మారుమూల ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం వీహెచ్‌పీ ప్రధాన బాధ్యత. విపత్తుల సమయంలో బాధితులకు సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా పరిషత్ సేవా భావాన్ని ముందుకు తీసుకెళ్తోంది. హిందూ సమాజంలో ఏ వర్గం వెనుకబడినా అది మొత్తం సమాజం వెనుకబడినట్లేననే భావనతో సామాజిక సమరసతకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. కుల, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి హిందువూ పరస్పరం సోదరభావంతో మెలగాలి. ఇదే సనాతన ధర్మం మనకు నేర్పే మానవీయ విలువ. నేడు హిందువులు ప్రపంచంలోని అనేక దేశాల్లో నివసిస్తున్నారు. విదేశాల్లో జన్మించిన హిందూ యువతరానికి భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు, పండుగలు, సంప్రదాయాలు, దేవాలయాలు, ధార్మిక వారసత్వం గురించి అవగాహన కల్పించడం ఒక ముఖ్యమైన బాధ్యత. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజాన్ని అనుసంధానించే వేదికగా విశ్వహిందూ పరిషత్ పాత్ర మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటోంది. 'ప్రపంచంలో ఎక్కడ హిందువు ఉన్నా.. అతని సాంస్కృతిక మూలాలు భారతీయ సనాతన సంప్రదాయంతో అనుసంధానమై ఉండాలి' అనే భావనను బలపరచడం అవసరం. భారత భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక విద్యతో పాటు మన సంస్కృతి, చరిత్ర, కుటుంబ విలువలు, దేశభక్తి, సేవాభావం, ధర్మబద్ధమైన జీవన విధానం గురించి కూడా యువత తెలుసుకోవాలి. ధర్మం అంటే కేవలం దేవాలయానికి వెళ్లడం లేదా పూజలు చేయడం మాత్రమే కాదు. ధర్మం అంటే సత్యం, న్యాయం, కర్తవ్యం, సేవ, త్యాగం, పరస్పర గౌరవం, సమాజం పట్ల బాధ్యత. ఈ విశాలమైన ధర్మ భావనను యువతలో పెంపొందించడమే నేటి అవసరం. హిందూ సమాజంలోని ప్రతి కుటుంబం ధర్మం పట్ల అవగాహన కలిగి ఉండాలి. ప్రతి గ్రామంలో ధర్మచైతన్యం పెరగాలి. ప్రతి యువకుడిలో సేవాభావం పెంపొందాలి. ప్రతి కుటుంబంలో సంస్కారం బలపడాలి. ప్రతి హిందువు మరో హిందువును తన సోదరుడిగా భావించే పరిస్థితి ఏర్పడాలి. శ్రీకృష్ణుడు గీతలో చేసిన కర్తవ్యబోధనే మనకు మార్గదర్శకం. ధర్మం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి, సమాజ సేవలో పాల్గొనే ప్రతి కార్యకర్త, సంస్కృతి పరిరక్షణకు కృషి చేసే ప్రతి కుటుంబం... హిందూ సమాజ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది. ఈ పవిత్ర శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా, విశ్వహిందూ పరిషత్ 62వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని "హిందవః సోదరాః సర్వే" (హిందువులందరూ సోదరులే) అనే భావంతో హిందూ సమాజం మరింత సంఘటితం కావాలని, సనాతన ధర్మం శాశ్వత విలువలను ప్రపంచానికి మరింత బలంగా చాటాలని మనమందరం సంకల్పిద్దాం.

# అక్షరం నుండి అభ్యున్నతి
## సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



అక్షరం ఒక్కటే -- అది చీకట్లో వెలుగు తెస్తుంది.. అజ్ఞానంలో జ్ఞానం నింపుతుంది.. బానిసత్వంలో స్వేచ్ఛను ఊపిరి పీల్చుకునేలా చేస్తుంది. 1966లో యునెస్కో ప్రకటించిన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం 2026కి చేరుకుని, సరిగ్గా 60 ఏళ్ల తన ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటోంది. ఈ సందర్భంగా యునెస్కో నిర్దేశించిన నేపథ్యం -- "ప్రజలకు, భూగోళానికి, అభ్యున్నతికి అక్షరాస్యత" (Literacy for people, planet and prosperity) -- కేవలం పాఠ్యపుస్తకపు నినాదం కాదు; అది నేటి మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లకు పరిష్కారం. ప్రపంచంలో ఇంకా 739 మిలియన్ల మందికి అక్షరాస్యత లేకపోవడం, భారతదేశంలో 80.9% సగటు అక్షరాస్యత ఉన్నా 22% పైగా ప్రజలు ఇంకా నిరక్షరాస్యులుగా ఉండటం, ప్రత్యేకించి మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 72.6%తో దేశంలోనే అడుగున, తెలంగాణ 76.9%తో జాతీయ సగటు కంటే వెనుకబడి ఉండటం -- ఇవన్నీ ఈ రోజు మనం ఆగి ఆలోచించాల్సిన వాస్తవాలు.

అక్షరాస్యత అనేది గణాంకాల పట్టికలోని సంఖ్య కాదు; అది ఒక వ్యక్తి ఆత్మవిశ్వాసం, ఒక కుటుంబం ఆర్థిక స్థిరత్వం, ఒక సమాజం ప్రజాస్వామ్య శక్తి. ఒక దేశం భవిష్యత్తు పునాది. ఈ 60వ వార్షికోత్సవ సందర్భంగా ప్రపంచ వేదిక నుండి మన గ్రామాల వరకూ, అక్షరం వల్ల కలిగే పరివర్తన.. ఇంకా మిగిలిన సవాళ్లు, ఆ సవాళ్లను అధిగమించే ఉద్యమాల ఆవశ్యకత అంతే అవసరం. ఎందుకంటే, అక్షరం చదివిన ప్రతి ఒక్కరూ ఒక కొవ్వొత్తి వెలిగించినట్లే -- ఆ వెలుగు ఒంటరిది కాదు, అది లక్షల కొవ్వొత్తులను వెలిగించే శక్తి కలిగి ఉంటుంది. అక్షరాస్యత ఒక ప్రాథమిక మానవ హక్కు. ఇది ఇతర మానవ హక్కుల ఆస్వాదనకు, స్వేచ్ఛకు, ప్రపంచ పౌరసత్వానికి తలుపులు తెరుస్తుంది. నేటి డిజిటల్ యుగంలో కేవలం చదవడం, రాయడం మాత్రమే సరిపోదు. మీడియా, సమాచార అక్షరాస్యతను కూడా పాఠ్యాంశాల్లో భాగం చేయాలని యునెస్కో సూచిస్తోంది.

**ప్రపంచంలో పురోగతి.. సవాళ్లు**

– ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యత రంగంలో గణనీయమైన పురోగతి సాధించారు. యునెస్కో గణాంకాల ప్రకారం, ప్రస్తుతం ప్రపంచ జనాభాలో 86% కంటే ఎక్కువ మంది చదవడం, రాయడం వచ్చు. 1979లో ఇది కేవలం 68% మాత్రమే. యువత (15-24 సంవత్సరాలు) అక్షరాస్యత రేటు 93% కాగా, వయోజన అక్షరాస్యత రేటు 88%గా ఉంది. అయితే ఇంకా ఎంతో చేయాల్సి ఉంది. 2024 నాటికి కనీసం 73.9 కోట్ల మంది యువకులు, వయోజనులు ప్రాథమిక అక్షరాస్యతా నైపుణ్యాలు లేకుండానే ఉన్నారు. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా 10 మంది పిల్లల్లో నలుగురు చదవడంలో కనీస నైపుణ్యాన్ని కూడా సాధించడం లేదు. 2023లో 27.2 కోట్ల మంది పిల్లలు, కౌమారదశలో ఉన్నవారు పాఠశాలకు దూరంగా ఉన్నారు. ప్రాథమిక పాఠశాల పూర్తి చేయాల్సిన వయస్సులో, సగం మంది విద్యార్థులు మాత్రమే చదవడంలో కనీస ప్రావీణ్యతను సాధిస్తున్నారు. ఉప-సహారా ఆఫ్రికాలో 29% మంది యువకులు మాత్రమే ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తి చేస్తుంటే, ప్రపంచ సగటు 62% అక్షరాస్యతలో ప్రాంతీయ అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయి. అక్షరాస్యత పేదరికాన్ని తగ్గిస్తుంది, ఉపాధి అవకాశాలను పెంచుతుంది. ఆరోగ్యం, స్థిరమైన అభివృద్ధిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. మహిళలు అక్షరాస్యులైతే వారి కుటుంబాల ఆరోగ్యం, విద్యపై, ముఖ్యంగా బాలికల విద్యపై తక్షణ ప్రభావం పడుతుంది.

**భారతదేశంలో..**

– భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు అక్షరాస్యత రేటు కేవలం 14% మాత్రమే. నేటికి భారతదేశం అక్షరాస్యత రంగంలో కొంతమేరకు పురోగతి సాధించింది. 2023-24 నాటికి ఏడేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గలవారిలో భారతదేశ సగటు అక్షరాస్యత రేటు 80.9%కి చేరుకుంది. పురుషుల అక్షరాస్యత 87.2% కాగా, మహిళల అక్షరాస్యత 74.6%. మొత్తం లింగ అంతరం 14.4 శాతం పాయింట్లుగా ఉంది. అయితే యువత (15-24 సంవత్సరాలు) మధ్య ఈ అంతరం 3.8 శాతం పాయింట్లకు తగ్గడం గమనార్హం. ఇది యువతరంలో అక్షరాస్యత వేగంగా పెరుగుతున్నదని సూచిస్తుంది.

?దేశంలో రాష్ట్రాల వారీగా అక్షరాస్యతలో పెద్ద తేడాలు కనిపిస్తున్నాయి. మిజోరం 98.2% అక్షరాస్యతతో అగ్రస్థానంలో ఉండగా, లక్షద్వీప్ 97.3%, నాగాలాండ్ 95.7%, కేరళ 95.3% అక్షరాస్యత కలిగి ఉన్నాయి. మేఘాలయ (94.2%), త్రిపుర (93.7%), చండీగఢ్ (93.7%), గోవా (93.6%), పుదుచ్చేరి (92.7%), మణిపూర్ (92%) వంటి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు అధిక అక్షరాస్యత కలిగి ఉన్నాయి.

?భారత ప్రభుత్వం అక్షరాస్యతను పెంచడానికి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. సార్వత్రిక విద్యా హక్కు చట్టం, సర్వ శిక్షా అభియాన్, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు, డిజిటల్ సాక్షరత కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. గ్రామీణ-పట్టణ అంతరం, లింగ అంతరం, సామాజిక-ఆర్థిక అంతరాలు ఇంకా సవాలుగా ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో వాస్తవాలు

– తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రెండూ సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.

- PLFS 2023-24 సర్వే డేటా ప్రకారం అక్షరాస్యత రేటు 72.6%. ఇది భారతదేశంలోనే అతి తక్కువ అక్షరాస్యత రేటు. ఈ విషయంలో బీహార్ (74.3%) కూడా ఆంధ్రప్రదేశ్ కంటే మెరుగ్గా ఉంది. నీతి ఆయోగ్ 2026 మేలో విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లో పదో తరగతి పూర్తయ్యాక ఇంటర్మీడియట్ కు వెళ్లే విద్యార్థుల సగటు 76% కాగా, 24% మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు. మాధ్యమిక స్థాయిలో చదువు మానేస్తున్న వారి సంఖ్య 15.5%గా అత్యధికంగా ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్లో విద్యా వ్యవస్థలో లోపాలను ఎత్తిచూపుతోంది.

తెలంగాణ అక్షరాస్యత రేటు 76.9%గా ఉంది. 2011 జనగణనలో ఇది 72% ఉండగా, ఒక దశాబ్దంలో 76.9%కి పెరిగింది. తెలంగాణలో 18-24 సంవత్సరాల వయస్సు గలవారిలో అక్షరాస్యత రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉంది. ఈ వయస్సు వారిలో పురుషుల అక్షరాస్యత 90%, మహిళల అక్షరాస్యత 79.5%. ఉన్నత విద్యలో స్త్రీల నమోదు 41.6% కాగా, పురుషుల నమోదు 38.5%. ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానంలో తెలంగాణ గణనీయమైన పురోగతి సాధించింది. 2025-26 ఖీచీ అసెస్మెంట్ ప్రకారం, 35% మంది విద్యార్థులు దాదాపు అన్ని వాక్యాలను చదవగలరు. ఇది 2022-23 అసెస్మెంట్ (9%) కంటే నాలుగు రెట్లు మెరుగు. తెలుగు వాక్యాల పఠనం 35%కి, ఆంగ్లం 4% నుండి 29%కి, ఉర్దూ 40%కి చేరుకుంది.

సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రాలు..

భారతదేశంలో 'సంపూర్ణ అక్షరాస్యత' (100% అక్షరాస్యత) అనేది ఒక గణాంకపరమైన లక్ష్యం మాత్రమే కాదు; అది ఒక రాష్ట్రం యొక్క సామాజిక, ఆర్థిక, పాలనా పరిపక్వతకు నిదర్శనం. ఇటీవలి సంవత్సరాలలో, ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉల్లాస్ (ఖూూూూ) కార్యక్రమం వల్ల, అనేక రాష్ట్రాలు ఈ లక్ష్యాన్ని సాధించాయి.

– మిజోరం2025 మే 20న, మిజోరం అధికారికంగా భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన మొదటి రాష్ట్రంగా ప్రకటించబడింది. ఆ సమయంలో దాని అక్షరాస్యత రేటు 98.2%గా ఉంది. మిజోరం తర్వాత, గోవా సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రెండవ రాష్ట్రంగా అవతరించింది. ఇది 99.72% అక్షరాస్యత రేటును కలిగి ఉంది. త్రిపు 2025 జూన్ 23న, మూడవ రాష్ట్రంగా అధికారికంగా ప్రకటించబడింది. దీని అక్షరాస్యత రేటు 95.6%గా ఉంది.

ఈ రాష్ట్రాలు 95% కంటే ఎక్కువ అక్షరాస్యత రేటును కలిగి ఉన్నప్పటికీ, '100%' అనేది ఒక ప్రకటనాత్మక లక్ష్యం. వాస్తవ ప్రపంచంలో, జనాభా గణాంకాలలో చిన్న లోపాలు, లేదా చాలా మారుమూల ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి, ఇది ఆ రాష్ట్రాలు దాదాపు సార్వత్రిక అక్షరాస్యతను సాధించాయని సూచిస్తుంది.

? కేరళ విషయంలో ఒక ప్రత్యేకత. సాధారణ అక్షరాస్యతలో కేరళ ఎప్పుడూ అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, దాని అక్షరాస్యత రేటు 95.3%. అయితే, కేరళ 100% డిజిటల్ అక్షరాస్యత సాధించిన మొదటి భారతీయ రాష్ట్రంగా ప్రకటించబడింది. అంటే, కేరళలోని ప్రతి ఒక్కరికీ డిజిటల్ సాధనాలను ఉపయోగించడం వచ్చని అర్థం.

అక్షరాస్యత ఉద్యమాల ఆవశ్యకత..

దేశంలో అక్షరాస్యత ఉద్యమాల ఆవశ్యకత గురించి మాట్లాడుకోవాలంటే, మొదట కొన్ని మౌలిక వాస్తవాలను అర్థం చేసుకోవాలి. ప్రపంచ బ్యాంకు ప్రమాణాల ప్రకారం, 2011 జనగణన నాటికి భారతదేశంలో 15 ఏళ్లు పైబడిన వారి అక్షరాస్యత రేటు 69.3% మాత్రమే. ఇది మనం సాధారణంగా చెప్పుకునే 80.9% (7 ఏళ్లు పైబడిన వారి) సంఖ్యకు చాలా భిన్నంగా ఉంటుంది. ఈ 11 శాతం పాయింట్ల అంతరం, మన దేశంలో పెద్దల అక్షరాస్యత ఇంకా ఎంత లోతైన సవాలుగా ఉందో చెబుతుంది. ఈ అంతరంలో ఉన్న వారు యాదృచ్ఛికంగా కాదు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, దళితులు, ఆదివాసీలు, కాలానుగుణ వలస కూలీలు, మారుమూల ప్రాంతాల ప్రజలు. భారతీయ విద్యావ్యవస్థ శతాబ్దాలుగా కొనసాగుతున్న కుల వివక్ష, పేదరికం వలసల కారణంగా ఈ వర్గాలను చాలా వరకు విద్యా పరిధిలోకి తీసుకురాలేకపోయింది. ఈ సామాజిక వాస్తవాలను గుర్తించకుండా కేవలం సగటు గణాంకాలతో సంతృప్తి చెందడం సరికాదు . ఇక్కడే అక్షరాస్యతా ఉద్యమాల ఆవశ్యకత నిజంగా మొదలవుతుంది. అక్షరాస్యత అనేది కేవలం అక్షరాలు చదవడం, రాయడం మాత్రమే కాదు. ఈ నాటి సాంకేతిక యుగంలో, దాని నిర్వచనం చాలా విస్తృతమైంది. నేడు అక్షరాస్యత అంటే లెక్కలు చేయడం, డిజిటల్ సాధనాలను ఉపయోగించడం, ఆర్థిక వ్యవహారాలు నిర్వహించడం, పౌర జీవితంలో పూర్తిగా పాల్గొనే సామర్థ్యం కూడా. మధ్యప్రదేశ్ టోని ఒక చిన్న గ్రామంలో దియా బాయి అనే మహిళ ఒకప్పుడు బ్యాంకు నుండి డబ్బు తీసుకోవడానికి లేదా ఏదైనా పథకానికి దరఖాస్తు చేయడానికి ఇతరుల సహాయం కోసం ఎదురుచూసేది. నేడు, ఆమె స్వయంగా ఆ పనులు చేయడమే కాకుండా, తన గ్రామంలోని ఇతర మహిళలకు మార్గదర్శిగా నిలుస్తోంది.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాస్యత అభివృద్ధి చెందుతున్నప్పటికీ, జాతీయ సగటు (80.9%) కంటే ఇంకా వెనుకబడి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, మహిళల్లో అక్షరాస్యత మరింత తక్కువగా ఉండటం ఆందోళనకరం.

– అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం 2026 అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను, దాని 60 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తు చేసుకునే సందర్భం. మన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా అక్షరాస్యతను పెంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే సంపూర్ణ అక్షరాస్యత సాధించాలంటే మరింత వేగవంతమైన కృషి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, లింగ అసమానతల తొలగింపు, నాణ్యమైన విద్యా బోధన అవసరం. ఎందుకంటే అక్షరాస్యత కేవలం అక్షరాలను గుర్తించడం మాత్రమే కాదు -- అది వ్యక్తి స్వేచ్ఛకు, సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి పునాది.

కొలనుపాక కుమారస్వామి
9963720669, వరంగల్.

### తలాపునే గోదావరి, తాలిపేరు.. బీడు భూమిగా ఏజెన్సీ కోనసీమ

**వర్షాల కోసం రైతన్నల ఎదురు చూపులు**



**దుమ్ముగూడెం :** ఏజెన్సీ కోనసీమగా పేరున్న దుమ్ముగూడెం మండలంలో ఈ ఏడాది వరిపంట సాగు చేయడం రైతులకు కష్టంగా మారింది. మండలంలో పంటలు వేసినప్పటికీ వర్షాలు లేకపోవడంతో సాగునీరు కరువై పంటలు బీడుగా మారుతున్నాయి. మండలంలోని పైడాకుల మడుగులో చిన గుబ్బలమంగి ప్రాజెక్టు ఆయకట్టు కింద 2,550 ఎకరాల వరి సాగు ప్రతి ఏటా చేస్తుంటారు. వర్షాకాలంలో మూడుసార్లు నిండితే పంటలు పండుతాయి. కానీ ఈసారి ఎగువన చత్తీస్‌గఢ్ లో వర్షాలు లేకపోవడంతో నీరు రాలేదు. ఈ ఏడాది రైతులు నార్లు పోసి ఎదురు చూస్తున్నారు. అలాగే చిన నల్లబెల్లి చెరువు ఆయకట్టు 410 ఎకరాలు సాగులో ఉంది. కాగా ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో రైతులు నార్లు పోసి ఎదురు చూస్తున్నారు. ముందుగా కొంత వర్షం పడటంతో నాట్లు వేశారు. గుబ్బలమంగి ప్రాజెక్టు కింద 2,500 ఎకరాలు ఉండగా 500 ఎకరాలు మాత్రమే వరి సాగు చేశారు. నల్లబెల్లి చెరువు కింద 25 ఎకరాలు సాగు చేశారు. మిగతా భూమంతా బీడు భూములుగా మారాయి. తలాపునే తాలిపేరు కెనాల్ ఉంది. తూరుబాక వరకు తాలిపేరు కెనాల్ ద్వారా సాగునీరు వెళ్తుంది. కాని ఆ ప్రాంతంలో చెరువులు నింపడానికి ఉపయోగం లేదని రైతులు అంటున్నారు. గోదావరి పక్కన ఉన్నప్పటికీ తాలిపేరు గోదావరి నదులు ఉన్నప్పటికీ మాకు ఉపయోగం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో చిన్నగుబ్బలమంగి ప్రాజెక్టును ఆర్ఆర్ఆర్ పథకంలో పెట్టి అభివృద్ధి చేశారు. అనంతరం దీని నిర్వహణ మరిచిపోవడంతో ఇప్పుడు నీరు లేక వెలవెలబోతుంది.

# శ్రీనివాసపూర్‌లో బీఆర్ఎస్ పోరుబాట మురికికాల్వలపై నిరసన

- వెయ్యి రోజుల పాలన సమస్యలు మాత్రం తీరలే
- నర్సరీకి నిధులెక్కడ? మొక్కల సంరక్షణ ఏదీ!
- రూ.1.50 కోట్ల నర్సరీ నేడు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం
- హరితహారానికి హామీలు మొక్కల సంరక్షణకు నిర్లక్ష్యం!
- మురికికాల్వలతో అవస్థలు కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ ధ్వజం
- పారిశుధ్యం గాలికొదిలారా? శ్రీనివాసపూర్‌లో బీఆర్ఎస్ ఆగ్రహం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 06 మీ వార్త





వనపర్తి పట్టణ కేంద్రంలోని శ్రీనివాసపూర్ 8వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురికికాల్వల నిర్వహణ, పారిశుధ్యం, హరితహారం, నర్సరీ నిర్వహణపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, దేవర్ల నరసింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో మురికికాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో పారిశుధ్య సమస్యలు నెలకొంటున్నాయని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కాల్వల శుభ్రతపై అధికారులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రూ. 1.50 కోట్ల నర్సరీ పరిస్థితిపై ఆందోళన, గతంలో సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనివాసపూర్‌లో సుమారు రూ. 1.50 కోట్ల వ్యయంతో నర్సరీ ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ నర్సరీ నుంచి నాణ్యమైన మొక్కలను పార్కులు, ఇతర నర్సరీలకు, హరితహారం కార్యక్రమాలకు పంపించేవారని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు రూ. 50--60 లక్షలతో పాలీహౌస్ ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం దాని నిర్వహణ సరిగా లేక చిన్న మొక్కల స్థానంలో పెద్ద వృక్షాలు పెరిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.



నర్సరీని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేయడానికి కనీసం రూ. 20 లక్షలు కేటాయించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యావరణం, పారిశుధ్యంపై చిత్తశుద్ధి లేదని ఆరోపణ, కాంగ్రెస్ ప్రభుత్వానికి పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యంపై చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. నర్సరీలు, హరితహారం మొక్కల సంరక్షణ, మురికికాల్వల శుభ్రతపై అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ శంకరమ్మ, బాబు నాయక్ అధ్యక్షత వహించగా, రైతు సమితి అధ్యక్షుడు దేవర్ల నరసింహ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, స్టార్ రహీం, దేగ మహేశ్వర్‌రెడ్డి, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్, చిట్యాల రాము, మంద రాము, నాశనల్లి రాజు, సాగర్, సిరువాటి శంకర్, నందిమల్ల రమేష్, మునికుమార్, సిరిగిరి మన్యం, అస్లాం, శివగౌడ్, లక్ష్మణ్ గౌడ్, గోకం శివకుమార్, పసుల బాలకృష్ణ, సేవ్య నాయక్, ఆరిఫ్, ఆదర్శ్, వజ్రాల రమేష్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# అచ్యుతాపురంలో 12 జ్యోతిర్లింగాల శివాలయానికి భూమిపూజ

- 12 జ్యోతిర్లింగాల ఆలయ నిర్మాణానికి శ్రీకారం
- అచ్యుతాపురంలో శివాలయ నిర్మాణానికి భూమిపూజ
- జ్యోతిర్లింగాల ఆలయంతో ఆధ్యాత్మిక శోభ
- అచ్యుతాపురంలో ఘనంగా శివాలయ భూమిపూజ

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 06 మీ వార్త





వనపర్తి రూరల్ : వనపర్తి మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గుంటి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో 12 ద్వాదశ జ్యోతిర్లింగాల శివాలయ నిర్మాణానికి శనివారం ఉదయం 7:35 గంటలకు భూమిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎద్దుల సురేష్ గౌడ్‌కు సిద్ధాంతులు రమేష్ సిద్ధాంతి, నవీన్ సిద్ధాంతి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి దాతలుగా ముందుకు వచ్చిన ఎద్దుల కృష్ణయ్య గౌడ్--లలితమ్మ దంపతులు, వారి కుమారుడు ఎద్దుల సురేష్ గౌడ్--శశికళ దంపతులు, వారి కుమారుడు ఎద్దుల ప్రశాంత్ గౌడ్--సౌందర్య దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామంలో 12 జ్యోతిర్లింగాల శివాలయం నిర్మాణం చేపట్టడం పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తయితే గ్రామానికి ఆధ్యాత్మికంగా మరింత ప్రత్యేకత చేకూరుతుందని నిర్వాహకులు తెలిపారు.



ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈ. శాంతయ్య, మాజీ వనపర్తి మార్కెట్ చైర్మన్ గౌడ్, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్తులు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# గణేష్ ఉత్సవాలపై పోలీసుల నిఘా

- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- గణేష్ మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలి
- ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి
- గణేష్ ఉత్సవాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి
- భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలి
- వనపర్తి రూరల్ ఎస్సై హృషికేష్

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 06 మీ వార్త

వనపర్తి రూరల్ : వనపర్తి మండలంలోని గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు రూరల్ ఎస్సై హృషికేష్ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని, మండపాల నిర్వాహకులకు పలు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖ సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, రక్షణ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఎస్సై హృషికేష్ సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై, ఎంతటివారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు...



## కూలి తల్లి కూతురు... ఎంబీబీఎస్ సాధన!

- పేదరికాన్ని జయించి వైద్య విద్యలో అడుగుపెట్టిన హేమావతికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అభినందనలు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 06 మీ వార్త



వనపర్తి టౌన్ : పేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమించి ఎంబీబీఎస్ సీటు సాధించడం గర్వించదగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన బి. హేమావతిని ఆదివారం వనపర్తిలోని తన నివాసంలో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదరికం చదువుకు అడ్డంకి కాదని హేమావతి నిరూపించిందని అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్య సాధనపై పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. హేమావతి కష్టపడి చదివి మంచి వైద్యురాలిగా ఎదిగి, ముఖ్యంగా పేదలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. హేమావతి తండ్రి బి. మాధవుడు 2019లో మృతి చెందగా, అప్పటి నుంచి తల్లి బి. లత కూలి పని చేస్తూ కుమార్తెను చదివించారు. తల్లి పడిన కష్టాలను స్ఫూర్తిగా తీసుకుని హేమావతి వైద్య విద్యలో అడుగుపెట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తనను సన్మానించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి హేమావతి, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## కిరాణా షాప్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు తౌటం నవీన్

చిట్యాల సెప్టెంబర్ 06 మీవార్త



చిట్యాల: మండల కేంద్రానికి చెందిన పిట్టల రాజమౌళి నూతన గృహంలో కిరాణా షాప్ ఏర్పాటు చేయగా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు నాలుగో వార్డ్ సభ్యులు తౌటం నవీన్ హాజరై కిరాణం షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకుడు పిట్టల రాజమౌళికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన కిరాణా సరుకులను అందుబాటులో ఉంచుతూ వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని రాజమౌళి కి శుభాకాంక్షలు తెలిపారు.

## కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



బీరప్ప గడ్డ, సెప్టెంబర్ 6 ( మన మీ వార్త):



బీరప్పగడ్డ డివిజన్‌లోని కళ్యాణ్‌పురి కమ్యూనిటీ హాల్‌లో కిక్కర్స్ టైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆయన బెల్టులను అందజేశారు. అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఏదో ఒక శారీరక క్రీడ లేదా ఫిజికల్ యాక్టివిటీలో శిక్షణ ఇప్పించడం ద్వారా వారి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ వంటి కార్యక్రమాల్లో ప్రోత్సహించాలని సూచించారు. కిక్కర్స్ టైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచే పిల్లలు ఇంటర్‌స్టేట్, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైతే వారికి తనవంతుగా స్పాన్సర్‌షిప్ అందిస్తానని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ హామీ ఇచ్చారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్‌పురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వికాస్, ప్రధాన కార్యదర్శి గణేష్, అసోసియేషన్ సభ్యులు, కిక్కర్స్ టైక్వాండో క్లబ్ నిర్వాహకులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కట్ట మైసమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం

పటాన్ చేరు సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:

- మంజుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వార్షిక మహోత్సవం



బీరంగూడలోని శ్రీ కట్ట మైసమ్మ తల్లి త్రిశక్తి దేవత దేవస్థానం ద్వితీయ వార్షిక మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమీన్‌పూర్ మాజీ ఇన్‌చార్జి సర్పంచ్ మంజుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రత్యేకంగా శ్రీ మహాలక్ష్మి చండీ హోమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సిగారి చంద్రశేఖర్ మాట్లాడుతూ భక్తులంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు సి. రవి, గ్రామస్తులు, వడ్డెర సంఘం పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కృష్ణ బృందావన్ కాలనీలో ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం

- 53 ఓట్ల మెజారిటీతో గెలుపు.. అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి ఎన్నిక

పటాన్ చేరు సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ బృందావన్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. మొత్తం 307 ఓట్లు పోలవగా, ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్‌కు 180 ఓట్లు లభించాయి. ప్రత్యర్థి ప్యానెల్‌పై 53 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శరత్, కోశాధికారిగా త్రినాథ్‌బాబు, జాయింట్ సెక్రటరీగా యోగేందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రేవంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను కాలనీ వాసులు అభినందించారు. కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.



## జయమ్మ మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు సర్పంచ్ చిన్నఫాగా రాములు పరామర్శ

- మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక చేయూత

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబరు 06 మీ వార్త

వనపర్తి జిల్లా,మెంటేపల్లి: అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో ఆదివారం రాత్రి మంద జయమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెంటేపల్లి సర్పంచ్ చిన్నఫాగా రాములు సోమవారం మృతురాలి ఇంటికి వెళ్లి





కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జయమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సర్పంచ్ రాములు భరోసా ఇచ్చారు. అనంతరం మృతురాలి కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తనవంతు సహాయం అందించేందుకు ముందుంటానని సర్పంచ్ రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణయ్య, నాయకులు రాఘవరెడ్డి, నాగరాజు, ఎర్రమన్యం, వార్డు మెంబర్ విజయ్, ఎండీ బాబు తదితరులు పాల్గొని మృతురాలు జయమ్మకు సంతాపం తెలిపారు..

## కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ పోరాటం

మన మీ వార్త న్యూస్ : సెప్టెంబర్ 06, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన, నెరవేర్చని హామీలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్ నగరంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఆదివారం నగరంలోని ప్రధాన వీధుల మీదుగా ఆటో కార్మికులతో కలిసి ఈ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలన పూర్తిగా కుప్పకూలిందని, ప్రజా సమస్యలు తీవ్ర రూపం దాల్చాయని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నిర్ణయాల వల్ల ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతిని, వారి పొట్ట కొట్టే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ఆదాయం లేక నిత్యం తిండికి కూడా ఇబ్బందులు పడుతూ, పలువురు ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో సోదరులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు, నగరంలో పారిశుధ్య లోపాలపై బిఆర్ఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు. హైమది బజార్ లో నిర్మించిన





నూత మార్కెట్ దుర్గంధం తో అక్కడికి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే మహిళల సమస్యలపై ధర్నా,బైక్ ర్యాలీలు నిర్వహించామని, నేడు ఆటో కార్మికులకు మద్దతుగా నేడు ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. నూతన ప్రభుత్వానికి ప్రజలు కొంత సమయం ఇవ్వాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ వేచి చూశారని, కానీ 1000 రోజుల సమయం ఇచ్చినా కాంగ్రెస్ పాలనలో ఎలాంటి పురోగతి లేదన్నారు. తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే నిజమైన తెలంగాణవాది కేసీఆర్ మాత్రమేనని, రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని సర్వేలు కూడా స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12,000 ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పటివరకు ఆ డబ్బులు చెల్లించకపోవడంతో ఒక్కో ఆటో డ్రైవర్ కు రూ. 36,000 బాకీ పడిందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఈ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సుజిత్ సింగ్, నవీద్ ఇక్బాల్, చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొడకంచి లో కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీల బాకీ కార్డుల పంపిణీ

- ప్రభుత్వం ఇచ్చిన
- హామీలను వెంటనే అమలు చేయాలి..
- జిన్నారం మునిసిపల్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్..



పటాన్ చేరు సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:



సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలో నల్తూర్, కొడకంచి, ఉట్ల, దాదిగూడెం, మంగంపేట, జంగంపేట గ్రామాలలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల బాకీ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఇంటింటికి బాకి కార్డులు పంపిణీ చేస్తూ నిరసన కార్యక్రమలు తెలుపడం జరుగుతుంది. అన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్దన్ సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నాయకోటి రాజేష్, కౌన్సిలర్లు ఉన్యల శ్రీలత నాగరాజు, పూజారి రాజు, బత్తుల మహేష్ , ఆది రామకృష్ణ, శంకరప్ప, కొడకంచి మాజీ సర్పంచ్ శివరాజు, శ్రీశైలం యాదవ్, మల్లేశం , నరేందర్, గోవిందరాజు, రాజు, కృష్ణ, భీమ్రావు,కుమార్, వెంకటేష్ భాస్కర్, సాయి గౌడ్,నాగరాజు,వీరేష్, బిక్షపతి, మల్లేష్, భాస్కర్,మల్లేష్, మహేష్, విష్ణు, వెంకటేష్, శ్రీశైలం, మహేష్, రాజు, సత్యనారాయణ, వీరేష్,శ్రీకాంత్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం..
## కిలాడి లేడి ఆట కట్టించిన పోలీసులు

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 06, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లాలో సంచలనంగా మారిని బాలుడి కిడ్నాప్? కథ ఎట్టకేలకు సుఖాంతమైంది. బాలుడికి మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**అసలు ఏం జరిగిందంటే..**

బాల్కొండ మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరు పిల్లలతో శనివారం చికిత్స నిమిత్తం మాతాశిశు ఆస్పత్రికి వచ్చారు. అయితే వారిద్దరు పిల్లలు బయట ఆడుకుంటుండగా.. అందులో



చిన్న బాలుడిని ఓ మహిళ మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లింది. ఇదంతా సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యింది. బాలుడు కనిపించట్లేదని గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే అలర్ట్? అయ్యారు. డయల్? 112ను కాల్?చేశారు. పోలీసులు మాతా శిశు ఆస్పత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీ పుటేజీలను వెలికితీసి చూడగా మహిళ బాలుడిని తీసుకెళ్తున్నట్లుగా స్పష్టంగా కనిపించింది.

**అప్రమత్తమైన పోలీసులు..**

వెంటనే పోలీస్ శాఖ అప్రమత్తమైంది. సీపీ సాయిచైతన్య 8 బృందాలనే ఏర్పాటు చేశారు. వారంతా సీసీ పుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎట్టకేలకు ఆమెతో పాటు మరో నిందితుడిని ఏసీపీ శ్రీశైలం ఆధ్వర్యంలో పోలీసులు? అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సిద్దిపేట జిల్లాలోని దౌల్తాబాద్?లో వారిని పట్టుకొని, బాలుడిని రక్షించారు.

## రసమయి నోరు అదుపులో పెట్టుకో లేకపోతే నాలుక కోస్తాం తస్మాత్ జాగ్రత్త

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 06



మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు రసమయి బాలకిషన్ ఒక చదువుకున్న అజ్ఞాని అని చదువుకు తగ్గ సంస్కారం లేని సంస్కార హీనుడని మండిపడ్డారు.మచ్చలేని కవ్వంపల్లి కుటుంబం పై అర్థరహిత విమర్శలు చేసే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. కవ్వంపల్లి గారి తల్లిదండ్రులు మున్సిపాలిటీ లో పనిచేసి పోషించారని వారి పోషణ పట్ల కూడా పోషించే విధానాన్ని కించపరిచి దళితుల మరియు మున్సిపాలిటీ, గ్రామపంచాయతీల్లో పనిచేసే కార్మికులను సైతం కించపరిచే విధంగా మాట్లాడిన నీకు సరైన బుద్ధి చెప్తామని అన్నారు. ఉద్యమ సమయంలో గోషి, గొంగళి తో వచ్చి మానకొండూర్ టికెట్ కోసం కెసిఆర్ కుటుంబాన్ని బెదిరించి వారికి వ్యతిరేకంగా పాటలు పాడతానని సావు డప్పు కొడతానని బెదిరింపులకు గురి చేసింది నిజం కాదా? మొదటి నుండి నీ బ్రతుకంత బెదిరిపులేనని, నువ్వు సాంస్కృతిక సారథిగా ఉన్న సమయంలో ఎంతో మంది ఉద్యమ కారుల పొట్టకొట్టావని నిజమైన కళాకారులను మోసంచేసి,నకిలీ ఉద్యమ కారులకు ఉద్యోగాలు అమ్ముకున్న చరిత్ర నీది కాదా? అలాంటి చరిత్ర కలిగిన నువ్వు కవ్వంపల్లి గారి కుటుంబం గురుంచి అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని కవ్వంపల్లి కుటుంబ సభ్యుల కాలిగోటితో సమానం నువ్వు , ఉద్యోగాల పేరిట ఎంతో మంది అమాయక అమ్మాయిల జీవితాలతో ఆడుకున్న ఒక మూర్ఖుడివి నువ్వా కవ్వంపల్లి విమర్శించేది ఖబర్దార్ బిడ్డ ఇంకోసారి కవ్వంపల్లి గారి గురించి అడ్డగోలుగా విమర్శిస్తే నాలుక చిరుతామని మూర్ఖుడిలా ప్రవర్తిస్తే అదే రీతిలో ఘాటైన సమాధానం చెబుతామని హెచ్చరించారు.ఉద్యమ సమయంలో చెప్పులు గతిలేని నీకు ఫామ్ హౌస్ లు, కోళ్ల ఫారాలు, ఎకరాల కొద్ది భూములు ఎలా వచ్చాయో తెలపాలని డిమాండ్ చేశారు.

## నేత్రదానం చేద్దాం, అంధత్వాన్ని నివారిద్దాం

- మరణానంతరం నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపొచ్చు
- వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రిలో 41వ నేత్రదాన పక్షోత్సవాలు
- వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రమోహన్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 మీ వార్త






వనపర్తి,టౌన్ : నేత్రదానం చేయడం ద్వారా మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని వైద్యులు పేర్కొన్నారు. “నేత్రదానం చేద్దాం -- అంధత్వాన్ని నివారిద్దాం” అనే నినాదంతో వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రిలో 41వ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రి ఆప్తమాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మెడికల్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలకు నేత్రదానంపై అవగాహన కల్పించారు.ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ప్రజల్లో నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. “సర్వేంద్రియాణాం నయనం ప్రధానం” అనే సందేశంతో కళ్ల ప్రాధాన్యతను వివరిస్తూ, మరణానంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వైద్యులు పిలుపునిచ్చారు.మరణానంతరం కూడా వెలుగులు పంచొచ్చు.

**ఈ సందర్భంగా ఆప్తమాలజీ హెచ్ఓడీ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ...**

మనిషి మరణించిన తర్వాత కూడా అతని కళ్ల ద్వారా మరో వ్యక్తికి చూపు లభించే అవకాశం ఉందన్నారు. నేత్రదానం అనేది అత్యంత గొప్ప మానవతా కార్యక్రమమని, ఒక వ్యక్తి మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా చూపు కోల్పోయిన వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని తెలిపారు.నేత్రదానం విషయంలో ప్రజల్లో ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. నేత్రదానం గురించి ముందుగానే కుటుంబ సభ్యులకు తెలియజేయడం ద్వారా మరణానంతరం నేత్రదాన ప్రక్రియ సులభతరం అవుతుందని సూచించారు.ప్రజల్లో మరింత అవగాహన అవసరం,నేత్రదానం విషయంలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొన్నారు. కళ్లను దానం చేయడం వల్ల తమ ప్రాణాలు లేదా శరీరానికి ఎలాంటి హాని జరుగుతుందనే అపోహలు ప్రజల్లో ఉండకూడదని, శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.నేత్రదానం గురించి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు అవగాహన కల్పించాలని, తాము మరణించిన అనంతరం నేత్రదానం చేయాలనే తమ నిర్ణయాన్ని కుటుంబ సభ్యులకు ముందుగానే తెలియజేయాలని వైద్యులు కోరారు. యువత కీలక పాత్ర పోషించాలి.నేత్రదానంపై అవగాహన కల్పించడంలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని వైద్యులు సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా నేత్రదానం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.మనిషి జీవితం ముగిసినా,అతని చూపు మరో జీవితాన్ని వెలిగించాలి,అనే స్ఫూర్తితో ప్రజలు నేత్రదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆస్పత్రి డాక్టర్లు, ఆర్ఎంఓ డాక్టర్ జావిద్, డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, ఆప్తమాలజీ హెచ్ఓడీ డాక్టర్ శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దివ్య, డాక్టర్ ఉపేందర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గౌరీదేవి, వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, మెడికల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## సేవలకు గుర్తింపుగా గొంది వెంకటరమణకు ఇంటర్నేషనల్ మెడల్

కాసిపేట, సెప్టెంబర్ 6: (మన మీ వార్త మండల ప్రతినిధి)




మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్‌కు చెందిన గొంది వెంకటరమణ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థలో 2025--26 సంవత్సరంలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపు లభించింది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జీ ఆధ్వర్యంలో ఆయన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ మెడల్, అవార్డుతో సత్కరించారు.ఉలయన్స్ క్లబ్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు అందించిన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గొంది వెంకటరమణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. తన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ మెడల్, అవార్డుతో సత్కరించిన లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, నాయకులు, స్థానికులు గొంది వెంకటరమణను అభినందించారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం... రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- ఆధునిక సాగుతో రైతులకు ప్రయోజనం, స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాల పంపిణీ ఎమ్మెల్యే జీఎంఆర్
- నీటి పొదుపుతో అధిక దిగుబడులు సాధించాలి
- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జీఎంఆర్

ఉమ్మడి మాము మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 మీ వార్తా







కొత్తకోట: రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) అన్నారు. కొత్తకోట మండలం నాటవెల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో కొత్తకోట, మదనపురం మండలాల రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, హార్టికల్చర్ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొని రైతులకు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతుల అవసరాలను గుర్తించి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేపట్టినట్లు తెలిపారు. వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. ఆధునిక సాగు పద్ధతులను రైతులు వినియోగించుకోవడం ద్వారా నీటి వృథాను అరికట్టి, సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే సూచించారు. తోటల సాగు, సూక్ష్మ నీటిపారుదల విధానాలను ప్రోత్సహించడం ద్వారా రైతులు తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించేలా ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు అవసరమైన ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జీఎంఆర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

## పేద వృద్ధ మహిళలకు మధురమ్మ ట్రస్ట్ చేయూత.. 40 మందికి చీరల పంపిణీ





మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 06

హుజురాబాద్: పేదలు, వృద్ధులకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం శాలపల్లి--ఇందిరానగర్ గ్రామంలో పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ సూచించిన 40 మంది పేద వృద్ధ మహిళలకు ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, సర్పంచ్ కోడిగూటి కిరణ్ చేతుల మీదుగా చీరలు అందజేశారు.

**వృద్ధుల సంక్షేమం మనందరి బాధ్యత.. సర్పంచ్ కోడిగూటి కిరణ్**

వృద్ధులకు సమయానికి ఆహారం అందేలా చూడడంతో పాటు, వారి ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అవసరమైన సహాయం అందించాలి. వృద్ధుల శేష జీవితాన్ని సంతోషంగా గడిపేలా చూడటం మనందరి బాధ్యత. ప్రతి సంవత్సరం పేదలకు చీరలు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మధురమ్మ ట్రస్ట్‌ను అభినందిస్తున్నాం. మా గ్రామంలోని పేద వృద్ధ మహిళలకు చీరలు అందించినందుకు ట్రస్ట్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు." అని సర్పంచ్ కోడిగూటి కిరణ్ తెలిపారు. సామాజిక సేవలో భాగంగా పేద వృద్ధ మహిళలకు ట్రస్ట్ అందించిన సహకారం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కే. శ్రీధర్ రెడ్డి, జీవన్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు బాకీ కార్డుల పంపిణీ



మనోహరాబాద్ సెప్టెంబర్ 6 మన మీ వార్త ప్రతినిధి

మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్ గ్రామంలో బిఆర్ఎస్ ఉద్యమకారులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42 హామీలకు సంబంధించిన బాకీ కార్డులను ఇంటింటా పంపిణీ చేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి ఆజాం, తుమ్మల వెంకటేశ్వరరావు, బాలు యాదవ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా, ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సి. భారతి

- వినూత్న బోధన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, పాఠశాల అభివృద్ధికి విశేష కృషి
- భారతికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఘన సన్మానం

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 మీ వార్త



వనపర్తి జిల్లా,రేవల్లి: విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందిస్తూ, పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న రేవల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సి. భారతి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సి. భారతిని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. వినూత్న బోధనతో విద్యార్థుల్లో ఆసక్తి, ఉపాధ్యాయురాలు భారతి విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడానికే పరిమితం కాకుండా.. వారిలో సృజనాత్మకత, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పలువురు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి, వారి స్థాయికి అనుగుణంగా బోధన అందిస్తూ చదువుపై ఆసక్తిని పెంచుతున్నారని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు బలమైన విద్యా పునాది ఏర్పడితేనే భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి ఎదగగలరనే లక్ష్యంతో భారతి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులే కేంద్రంగా విద్యాబోధన, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు వారి అవసరాలకు అనుగుణంగా బోధనా విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, చదువుపై ఆసక్తిని కలిగించడం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా వివిధ విద్యా, సృజనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ.. విద్యను ఆసక్తికరంగా మార్చేందుకు ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని విద్యాభిమానులు పేర్కొన్నారు. తల్లిదండ్రులతో సమన్వయం, విద్యార్థుల విద్యా పురోగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కూడా కీలకమని భావిస్తూ.. వారితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల చదువు, ప్రవర్తన, అభ్యసన పురోగతిపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. పాఠశాల--తల్లిదండ్రుల మధ్య మంచి సంబంధాలను ఏర్పరచడంలో భారతి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. రేవల్లి మండలానికి గర్వకారణంఉత్తమ ఉపాధ్యాయురాలిగా సి. భారతి ఎంపిక కావడం రేవల్లి మండలానికి, ఆమె పనిచేస్తున్న పాఠశాలకు గర్వకారణమని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు పేర్కొన్నారు. ఆమె సేవలను గుర్తించి ఈ గౌరవం దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భారతికి దక్కిన ఈ గుర్తింపు మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ఆమె ఇదే ఉత్సాహంతో విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు...

# నూతన గృహప్రవేశ వేడుకలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి







- శుభకార్యానికి ప్రత్యేక అతిథిగా,పులెందర్--శైలజ దంపతులను ఆశీర్వదించిన నిరంజన్ రెడ్డి
- నాగవరంలో ఆత్మీయ పలకరింపులు,గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి
- నూతన ఇంట అడుగుపెట్టిన వేళ పులెందర్--శైలజ దంపతులకు మాజీ మంత్రి ఆశీస్సులు
- వనపర్తి 10వ వార్డు నాగవరం ప్రాంతంలో సందడి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 మీ వార్త

వనపర్తి టౌన్ : వనపర్తి పట్టణంలో నిర్వహించిన శుభకార్యాలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై సందడి చేశారు. పట్టణంలోని 10వ వార్డు నాగవరం ప్రాంతానికి చెందిన టీఎస్ఎస్పీడీసీఎల్ ఉద్యోగి సజ్జల పులెందర్--శైలజ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు. దంపతుల ఆహ్వానం మేరకు గృహప్రవేశ వేడుకకు చేరుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన గృహంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, పులెందర్--శైలజ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా దంపతులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నూతన గృహంలో వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. శుభకార్యానికి హాజరై తమను ఆశీర్వదించినందుకు కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు మాజీ మంత్రిని కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సజ్జల పులెందర్--శైలజ కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు....

# చలో ఇందిరా పార్క్ ధర్నా విజయవంతం చేయాలి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 06, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిర్వహించనున్న చలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి పిలుపునిచ్చారు. ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని, బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న మొత్తం ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని, ప్రభుత్వం సమస్యను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దినేష్ కులాచారి హెచ్చరించారు. ధర్నాకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగేనిజాంసాగర్ కింది భాగంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేయాలని బీజేపీ రైతుల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమస్యపై జిల్లా ఇంచార్జి కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యను వివరించడం జరిగిందన్నారు. అదే విధంగా మంత్రి ఉత్తమ్ కుమార్ కి కూడా లేఖ రాయడం జరిగిందన్నారు. బీజేపీ విజ్ఞప్తికి స్పందించి నీరు విడుదల చేసినందుకు జిల్లా ఇంచార్జి కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కొంత మంది ఒక్క లెటర్ రాయకున్నా మేము చేశామని గొప్పలు చేప్పుకుంటున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నిజాంసాగర్ కింది భాగానికి నీరు విడుదల చేసినందున రేపు చేపట్టాల్సిన నిరాహార దీక్షను వాయిదా వేసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో మళ్లీ రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదురైతే రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేవైఎం కో కోశాధికారి ఆమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న రేపటి చలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటానికి జిల్లా నుంచి బీజేవైఎం నాయకులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం యువమోర్చా ముందుండి పోరాడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఆమంద్ విజయ్ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ,మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బిలోజి నాయక్, మోర్చా అధ్యక్షులు పురుషోత్తం, బీసీ మోర్చా అధ్యక్షులు బొబ్బిలి వేణు గోపాల్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కార్పొరేటర్లు బెల్లల్ శశాంక్, గిరిబాబు, అర్జున్ రెడ్డి, రాకేష్, రాజ్ గణేష్, ఆనంద్, ఆనంద్ రావు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (6):



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు గడుస్తున్నా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ కార్డులను ఆమె ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను ఆకట్టుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం హామీల అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతులు,మహిళలు, యువత,నిరుద్యోగులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకే గ్యారంటీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమణగౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, సర్పంచ్ నారాయణరావు, ఉపసర్పంచ్ పాపయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జీఎంఆర్







- దంతనూర్‌లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ,ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే జీఎంఆర్
- దంతనూర్‌లో ఆధ్యాత్మిక వేడుకలు.. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే

ఉమ్మడి మామ మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 మీ వార్త

మదనాపురం: దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం దంతనూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే



జీఎంఆర్ పాల్గొన్నారు. నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక భరోసా, ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆ దిశగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాలకు భద్రమైన నివాసం కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఎమ్మెల్యే పాల్గొనడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

# బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 06, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రం ప్రాంగణంలో జరిగిన చిన్నారి కిడ్నాప్ కథ సుఖాంతమైంది. మూడు సంవత్సరాల బాలుడికి చాక్లెట్ ఆశచూపి ఎత్తుకెళ్లిన మహిళను, ఆమెకు సహకరించిన వ్యక్తిని పోలీసులు 24 గంటల్లోనే అరెస్టు చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఆదివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బాల్కొండ మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన మహిళ కాన్పు కోసం ఎంసీహెచ్ కు వచ్చింది. తన ఇద్దరు పిల్లలను కుటుంబ సభ్యులు ఎంసీహెచ్ ప్రాంగణంలో ఉంచగా కాన్పు కోసం మహిళను లేబర్ రూంకు తరలించారు. బయట ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులలో చిన్న వాడైనా వేదాన్ష్(3) ను రంగారెడ్డి జిల్లా మేడ్చల్ నివాసులు అయిన కోతాడి సుజాత,



కోతాడి ఎల్లం అనే వ్యక్తులు చాక్లెట్ ఆశచూపి ఎత్తుకెళ్లారు. తన తమ్ముడిని మహిళ చాక్లెట్ ఇస్తానని తీసుకెళ్లిందని అతని సోదరుడు కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు అప్రత్తమై 112 కు ఫోన్ చేసి సమాచారం అందించారు. నిజామాబాద్ 1వ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సీపీ ఆదేశాలతో సీసీఎస్, టెక్నికల్ టీంలు రంగంలోకి దిగి ఎంసీహెచ్ లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా మహిళ వేదాన్ష్ ను తీసుకెళ్తున్న వీడియోలు స్పష్టంగా కనిపించాయి. వీడియోల ఆధారంగా రాష్ట్రపతి రోడ్డు, బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో పరిశీలించారు. మహిళ చిన్నారిని తీసుకెళ్తున్న ద-శ్యాల ఆధారంగా సంగారెడ్డి జిల్లాలోని నిజాంపేట్ గ్రామంలో బాలుడిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీపీ తెలిపారు. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా ఐదు సంవత్సరాల్లోపు పిల్లలను ఆరుబయట ఆడుకునేటప్పుడు, ఆసుపత్రులు, స్కూళ్ళ వద్ద, ప్రయాణ ప్రాంగణాల్లో జాగ్రత్త వహించాలని సూచించారు. 24 గంటల్లో బాలుడి కిడ్నాప్ కేసును చేదించిన 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి, సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం ఆధ్వర్యంలోని టీం చాకచక్యంగా వ్యవహరించి సుఖాంతం చేసిందని వారిని సీపీ అభినందించారు.

# గంట రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివనగర్లో ఉచిత కంటి, శస్త్ర చికిత్స వైద్య శిబిరానికి అనూహ్య స్పందన







మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

-పేద ప్రజల సేవకే గంట రవికుమార్ ఫౌండేషన్ అంకితం.ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంట రవికుమార్.
-అక్షరాల వెలుగుల నుండి.. ఆనందాల కంటి చూపు దాకా.. నిరుపేదల నీడగా 'గంట రవికుమార్ ఫౌండేషన్'
-శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో గంట రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా కార్యక్రమం.
-వరంగల్ నగరం శివనగర్‌లో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో, గంట రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖురా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్రచికిత్స మరియు వైద్య శిబిరం ఈరోజు నిర్వహించబడింది.

ఈ సందర్భంగా గంట రవికుమార్ గారు మాట్లాడుతూ.. పేదల కళ్లల్లో ఆనందాల వెలుగుల కోసం శివనగర్‌లో ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం., సమాజంలో నిరుపేదలకు, వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడమే తమ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఆరోగ్యకరమైన చూపే మనిషి జీవితానికి అత్యంత ప్రధానమైనది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎంతోమంది పేదలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, వారి కోసం ప్రముఖ శంకర కంటి ఆసుపత్రి నిపుణులైన వైద్యుల సహాయంతో ఈ ఉచిత కంటి వైద్య, శస్త్రచికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశాం అని ఆయన వివరించారు. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేయడంతో పాటు, ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు కూడా చేయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.
-శివనగర్ ప్రాంతా ప్రజలు, వృద్ధులు ఈ ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని సుమారు 1067 మంది కంటి పరీక్షలకు హాజరు కాగా, 722 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లుగా, శస్త్ర చికిత్స కోసం 42 మంది హైదరాబాద్ కి బయలుదేరుతున్నట్లుగా గంట రవికుమార్ గారు తెలిపారు.
-ఫౌండేషన్ ద్వారా గతంలో చేసిన అనేక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. పేద విద్యార్థులు ఆర్థిక కారణాల వల్ల చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో గతంలో విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సౌకర్యాన్ని, అలాగే ఉచిత ట్యూషన్ ఫీజులను అందజేశామని తెలిపారు. అంతేకాకుండా, పదో తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజులు చెల్లించి, వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించామని చెప్పారు. వీటితో పాటు నిరుపేద ప్రజల ఆకలి తీర్చడం, వైద్య సాయం అందించడం వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని వెల్లడించారు.
-రాబోయే రోజుల్లో కూడా గంట రవికుమార్ ఫౌండేషన్ తరఫున మరిన్ని ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను చేపడతామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందం, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, స్థానిక బిజెపి నాయకులు బైరి శ్యాంసుందర్, మార్త ఉషారాణి, వైట్ల గణేష్, తాళ్ళపెల్లి శ్రీను, సుంచు కేశవ్, మాదాసు రాజు, శివశంకర్, సూరజ్, స్రవంతి, సాగరిక, రమేష్, యాంచీ శ్రీను, కల్పన, గంట రవికుమార్ ఫౌండేషన్ సభ్యులు, పోశాల సతీష్, కందుకూరి విజయ్ కుమార్, శ్రీనివాస్, సురేష్, విక్రమ్ గౌడ్, సునీల్, వేణు, రాజు, శ్రీకాంత్, రంజిత్, సందీప్,శ్రవణ్, రాజ్ కుమార్, నాగరాజు, వెంకట్, రాజు, భాస్కర్, సంతోష్, మరియు బిజెపి జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్, బైరి నాగరాజు, కర్నె రవీందర్, అనిల్ గోగికర్, గోకే వెంకటేష్, అంకాల జనార్దన్, అనిల్ షేర్ల, ముద్దసాని కృష్ణ, హనుమంతు, సతీష్, బండి సుజాత, స్వర్ణజ, స్వరూప గార్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల జోలికొస్తే ఊరుకోం.. పోలీసులకు మాజీ మంత్రి పువ్వాడ హెచ్చరిక

**జూలూరుపాడు :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నేతల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో విధులు నిర్వహించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కొందరు పోలీసులు హింసను ప్రేరేపించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రస్తుతం అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి, తప్పుడు చర్యలకు పాల్పడుతున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తప్పుడు పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సరైన విధులు నిర్వహించి తగిన రీతిలో పనిచేయాలని పోలీసులకు హితవు పలికారు.



## శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయాన్ని సందర్శించారు.

మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ఆలయానికి విచ్చేసిన ఆజాద్ గారికి ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ ఆజాద్ గారు ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ వెంట మాజీ కార్యనిర్వహణాధికారులు జ్ఞానదేవ్ రెడ్డి, శ్రీ రాజేంద్రం, మేడారం ఈ.ఓ యం. వీరస్వామి, రత్నాకర్ శర్మ తదితరులున్నారు. అనంతరం వరంగల్ పోలీస్ కమీషనర్ శ్వేత కుటుంబ సతమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు పూజానంతరం సి.పి కుటుంబ సభ్యులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించారు. ఈ రోజు ఆదివారం కూడా కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలు అమ్మవారిని దర్శించుకున్నారు. రామల సునీత కార్యనిర్వహణాధికారి

## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

ప్రధాని నరేంద్ర మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. దిల్లీ యూనివర్సిటీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ విద్య, ఉద్యోగాలు, యువజన సంక్షేమం గురించి మాట్లాడకుండా, దానిని రాజకీయ ప్రచారంగా మార్చేశారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై రాజకీయ ముద్రలు వేస్తున్నారని విమర్శించారు. విమర్శనాత్మక ప్రశ్నలను అణచివేయడానికి, పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి విపక్షాలను కించపరిచే విశేషణాలను వాడడం ఆయనకు అలవాటుగా మారిందని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. "ప్రధాని మోదీ- మీరు నిన్న దిల్లీ యూనివర్సిటీలోని ఎస్?ఆర్?సీసీని సందర్శించారు. దేశ యువత, విద్య, వారి భవిష్యత్తుపై మాట్లాడడానికి అది ఒక మంచి అవకాశం. కానీ మీరు యువత వేసే ప్రశ్నలను ఎదుర్కొనేందుకు బదులుగా, మీ ప్రసంగం కాస్త మరో రాజకీయ ప్రచారంగా మార్చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలను అణచివేయడానికి, సొంత వైఫల్యాలను దాచడానికి మీరు ప్రతిపక్షాలకు కొత్త విశేషణాలను సృష్టిస్తున్నారు. నారాజ్ ఫూఫా (కోపదారి మేనమామ), దిమాగీ నక్సల్, అర్బన్ నక్సల్, ఖాన్ మార్కెట్ గ్యాంగ్, ఆందోళనజీవి, పరాన్నజీవి ఇలా చాలా విశేషణాలు మారుతూ ఉన్నప్పటికీ, మీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు మాత్రం మారడం లేదు."

### ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

యువత రిపోర్ట్ కార్డులో పెరుగుతున్న నిరుద్యోగం, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్‌లు, ఖరీదైన విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి లాంటివి ఉన్నాయని ఖర్గే పేర్కొన్నారు. "మోదీ- మీరు అందనంత దూరంలో ఉన్నప్పుడే మీకు ప్రత్యేక పరిచయ కార్యక్రమం అవసరం అవుతుంది. మోదీ తన రిపోర్టు కార్డు చూపించారు. దేశ యువత కూడా తన రిపోర్టు కార్డుతో సిద్ధంగా ఉంది. ఆ రిపోర్టు కార్డులో నిరుద్యోగం, ఏళ్ల తరబడి నిలిచిపోయిన ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్?లతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులు, రోజురోజుకూ ఖరీదు అవుతున్న విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి మొదలైనవి ఉన్నాయి. అందుకే విద్యార్థుల గొంతుక వినండి. సమస్యను పక్కదారి పట్టించడం వల్ల అవి పరిష్కారం కావు" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### యాంగ్రీ అంకుల్స్

శనివారం ప్రధాని మోదీ శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను విమర్శించేవారిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారిని 'యాంగ్రీ అంకుల్స్' అని అభివర్ణించారు. మోదీ ఎస్ఆర్‌సీసీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఈ క్యాంపస్ వెలుపల, మీకు ఒక కొత్త ప్రపంచం కనిపిస్తుంది. మీరు రెండు రకాల వ్యక్తులను కలుస్తారు. మొదటి రకం వారు సమాజం శక్తిని దేశ శక్తిగా మార్చే వ్యక్తులు. ఇక రెండో రకం వాళ్లు ఏ పని ప్రారంభమైనా యాంగ్రీ అంకుల్‌లాగా మారిపోతారు. ప్రతి పనిని వ్యతిరేకించడమే వారి పని. వారికి ఒకే ఒక డైలాగు తెలుసు- 'దీని అవసరం ఏముంది'. మేము ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహాన్ని (స్టాట్యూ ఆఫ్ యూనిటీ) నిర్మిస్తున్నప్పుడు, కొందరు ఫూఫాలు (అసంతృప్తితో ఉండే బంధువులు) దీని అవసరం ఏముందని అన్నారు. మేము హైస్పీడ్ రైళ్లు, యూపీఐ ప్రారంభించినప్పుడు కూడా అలానే అన్నారు. కానీ వారందరికీ భారతదేశం తగిన సమాధానం ఇచ్చింది. దేశానికి అవసరమైన పనిని చేయడానికి భారతదేశాన్ని ఎవరూ అపలేరు" అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీపై ఖర్గే విమర్శలు గుప్పించారు.

## విద్యార్థుల గొంతు వినండి



మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థుల సమస్యలకు కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామక ప్రక్రియ కాదని, మొత్తం వ్యవస్థపై వారికి నమ్మకం దెబ్బతినడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల గొంతు విని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే 'ఛత్రోం కీ గూంజ్' (విద్యార్థుల ప్రతిధ్వని) మరింత బిగ్గరగా వినిపిస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఆదివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మహారాష్ట్రలో విద్యార్థులు శాంతియుతంగా నిరసనలు చేపడుతున్నారని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పరీక్షలు, ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న సమస్యలతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇది ఒక్క అంశానికి పరిమితమైన సమస్య కాదని, విద్యా వ్యవస్థ, నియామక ప్రక్రియ, ప్రభుత్వ సంస్థలపై విద్యార్థుల్లో నమ్మకం సన్నగిల్లిందని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని రాహుల్ ఆరోపించారు. పేపర్ లీకులు, నియామకాలు నిలిచిపోవడం వంటి అంశాలు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా విద్యా ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయని, హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేవని విమర్శించారు. హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, నాణ్యత లేని ఆహారం వంటి సమస్యలను కూడా ఆయన ప్రస్తావించారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ)లోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

"మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. దీనికి కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామకం కాదు. మొత్తం వ్యవస్థపై పూర్తిగా దెబ్బతిన్న విశ్వాసమే. కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా, ప్రతి విద్యార్థి బీజేపీ పాలన వల్ల బాధపడుతున్నారు. పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలు, భరించలేని విద్యా ఖర్చు, హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, విషంలాంటి ఆహారం, డీబీటీలో మోసాలు. ఇప్పుడు ఎంపీఎస్సీ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థను తమ ఆధీనంలోకి తీసుకుని, దాని విశ్వసనీయతను నాశనం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారు చేస్తున్న ప్రతి డిమాండ్ సమర్థనీయమైనదే. ప్రభుత్వం వారి గొంతు విని తక్షణ చర్యలు తీసుకోవాలి.

## జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి వరంగల్ జిల్లా కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:



ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహిస్తారని, ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా తెలిపారు.
ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎనుమాముల ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి వరంగల్, సెప్టెంబర్ 6:

త్రైమాసిక తనిఖీలో భాగంగా ఆదివారం ఎనుమాముల మార్కెట్ యార్డులోని ఈవీఎం (జుఎవీ) గోదామును జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా గోదాంలో అమలులో ఉన్న భద్రతా చర్యలు, నిర్వహణ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.
ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.తనిఖీ లో డియార్వో విజయలక్ష్మి , వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హనుమకొండ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి హనుమకొండ జిల్లా కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:ద



చాహత్ బాజ్ పాయి జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు



మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:

మహబూబాబాద్ జిల్లాలో ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు,వార్డుల్లో ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఫామ్స్ 6,7,8 స్వీకరిస్తున్న సంబంధిత అధికారులు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఇనుగుర్తి, నరసింహారావుపేట, సిరోలు, డోర్నకల్, గూడూరు, మహబూబాబాద్ మండలాలలో సంబంధిత అధికారులు, తహసీల్దారులు, బి ఎల్ వోలు ఇప్పటికే షెడ్యూల్ ప్రకారం నోటీసులు జారీ చేసిన వారి నుండి అభ్యంతరాలు వివరాలు స్వీకరించి ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వద్ద ఆర్ఓబీ నిర్మాణానికి కృషి చేస్తా

\- ఎంపీ రఘునందన్‌రావు

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (6):**తూప్రాన్ నుంచి శివ్వంపేటకు వచ్చే జాతీయ రహదారిలో బ్రాహ్మణపల్లి ఎల్‌సీ-70 రైల్వే గేట్ ప్రయాణికులకు, నూతనంగా ఏర్పాటవుతున్న పరిశ్రమలకు ఇబ్బందికరంగా మారిందని సర్పంచులు తన దృష్టికి తీసుకువచ్చారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు.ఈ సమస్యపై రైల్వే డీజీఎంతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. తన హయాంలోనే బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తానని తెలిపారు. మండల పరిధిలోని శభాష్‌పల్లి గ్రామంలో గ్రామానికి చెందిన అశోక్ సాదుల నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌జీఎన్‌ఈవీ ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్‌ను ఎంపీ రఘునందన్‌రావు పరిశీలించారు.అనంతరం ఎలక్ట్రిక్ వాహనానికి చార్జింగ్ పెట్టి స్టేషన్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయని, ఇటీవల నేపాల్,



వయనాడ్,ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఘటనలు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ యువత ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకుని ఉపాధి అవకాశాలు పొందడం అభినందనీయమన్నారు. పల్లె ప్రాంతంలోనూ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా అశోక్ సాదుల యువతకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే కాలుష్యం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. ప్రజలు క్రమంగా



**శభాష్ పల్లి లోఎలక్ట్రిక్ వాహనానికి చార్జింగ్ పెట్టి స్టేషన్ ప్రారంభిస్తున్న ఎంపీ రఘునందన్ రావు**

ఎలక్ట్రిక్ వాహనాల వైపు మళ్లి ఆరోగ్యకరమైన, పర్యావరణహిత జీవన విధానానికి సహకరించాలని ఎంపీ కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్ దాస్ మల్లేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల, సర్పంచ్ అయ్యగారి యాదగిరి,ఉపాధ్యక్షులు అశోక్ సాదుల, నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు బిక్షపతి, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అటవి భూమిలో జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (6):

మండల పరిధిలోని దంతాన్‌పల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండానే కొంతకాలంగా అటవి భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. జేసీబీలతో భారీగా మట్టిని తవ్వి,రాత్రి సమయాల్లో గుట్టుచప్పుడు కాకుండా టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు.
అటవి భూమిలో యంత్రాలతో మట్టి తవ్వకాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.రాత్రి వేళల్లో వరుసగా టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.అక్రమంగా మట్టి తరలింపుతో ప్రభుత్వ,అటవీ భూములకు నష్టం వాటిల్లడంతో పాటు సహజ వనరులు దెబ్బతినే ప్రమాదం ఉంది.రాత్రి వేళల్లో టిప్పర్లలో మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.టిప్పర్ల రాకపోకలతో గ్రామీణ



రహదారులు దెబ్బతినే అవకాశం ఉందని,దుమ్ము, శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అనుమతులు లేకుండా ఇంత పెద్ద ఎత్తున మట్టి తరలింపు జరుగుతుంది.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి రెవెన్యూ, అటవీ,మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో టిప్పర్ల రాకపోకలను పర్యవేక్షించి దంతాన్‌పల్లి గ్రామ శివారులో జరుగుతున్న మట్టి తవ్వకాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి,ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నెక్కొండ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్

# కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:

విద్యార్థులకు మెరుగైన విద్యా, వసతి సౌకర్యాలు అందించాలి. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 6:నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించారు. కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న బోధన, వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు చదువుతున్న విషయాలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గదులు, భోజనశాల, వంటశాల తదితర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని అందించాలని, వంటశాల, భోజనశాల పరిసరాల్లో పరిశుభ్రతను



నిరంతరం పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.



పాఠశాల, జూనియర్ కళాశాల నిర్వహణకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులతో సమీక్షించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.
ఈ సందర్శన లో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డిటిడివో నారాయణ రెడ్డి, తహసిల్దార్ ఎంపీడీవో , నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్,ఎంఎంశీ హమీద్, సంబంధిత ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మపల్లి లో ప్రత్యేక అవేర్నెస్ కల్పిస్తున్న

# ఎస్ఐఆర్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

\- మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

నర్సంపేట మండలం లక్ష్మపల్లిలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ కంపెయిన్ డే లో పోలింగ్ కేంద్రాలలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లకు అందిస్తున్న సేవలు, సంబంధిత దరఖాస్తులు మరియు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా, ఫారం 6,7,8 లను అందుబాటులో ఉండేలా చూడాలని,నిర్దేశించిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి లోపాలకు



తావులేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శని,ఆదివారాల్లో నిర్వహించినాఎస్ఐఆర్ (ా×=) ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనైనదని, మళ్ళీ ఈ నెల 12,13 తేదీలలో కుండా ఎస్ ఐ ఆర్ పై



ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.
ఈ అవగాహాన్ని ఏదేని సందేహాలు ఉన్న ఓటర్లు ఉపయోగించు కోవాలని వారు అన్నారు.
ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

# హనుమకొండ వినూత్న ఉత్పత్తులతో స్వయం ఉపాధికి అవకాశాలు








**– యువత ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**హనుమకొండ గోపాల్ పూర్ లో అరిస్సా గ్రోత్ ఫార్మ్స్ మిల్లెట్ పన్నీరు మాన్యూఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్‌లి మిల్లెట్ ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంతోపాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు.

ఆదివారం హనుమకొండ గోపాల్ పూర్ జవహర్ కాలనీలో ఐఐఎంఆర్ న్యూట్రి హబ్ ప్రోత్సాహంతో ఉజ్వల చంద్రగిరి అనే యువతి ఎంటర్‌ప్రెన్యూషిప్ లో భాగంగా నెలకొల్పిన అరిస్సా గ్రోత్ ఫార్మ్స్ మిల్లెట్ పన్నీరు మాన్యూఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఉత్పత్తి యూనిట్ కు సంబంధించిన వివరాలను ఎంటర్‌ప్రెన్యూరర్ ఉజ్వలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలో దేశంలోనే తొలిసారిగా ప్లాంట్ బేస్డ్ మిల్లెట్ పన్నీర్ తయారీ యూనిట్ ఇది అని, ఈ యూనిట్‌లో పాల ఉత్పత్తులతో కాకుండా మొక్కల నుంచి లభించే ప్రోటీన్‌ను ఉపయోగించి నాన్-డెయిరీ మిల్లెట్ పన్నీర్, మిల్లెట్ బాసుంది తయారు చేస్తామని తెలిపారు.

ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ ఆహార ఉత్పత్తుల తయారీకి ఈ యూనిట్ దోహదపడుతుందన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (××వీ=) ఆర్కేవీవై రాఫ్తార్ కార్యక్రమం ద్వారా స్థాపించినట్లు పరిశ్రమ నిర్వాహకురాలు ఉజ్వల కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల తయారీలో ఐఐఎంఆర్ వంటి సంస్థల సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని సూచించారు. ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమలకు ప్రస్తుతం విస్తృతమైన డిమాండ్ ఉందని, నిరుద్యోగ యువత కొత్త పరిశ్రమల ఏర్పాటుతో స్వయం ఉపాధి సాధించాలని తెలిపారు.

మిల్లెట్ ఉత్పత్తుల తయారీ రంగంలో మహిళలు, యువతకు స్వయం ఉపాధి, స్వయం ఆర్థిక సాధికారతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాలు, పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ న్యూట్రి హబ్ కు చెందిన డాక్టర్ జె.స్టాన్లే , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, న్యూట్రిహబ్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలి

**– రౌడీషీటర్లకు మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ హెచ్చరిక**

**మన మీ వార్త సెప్టెంబర్ 06 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:**

వరంగల్: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు.

పండుగ సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటు, ప్రత్యేక పూజలు, ఊరేగింపులు, నిమజ్జనం కార్యక్రమాల సమయంలో ఎలాంటి గొడవలు, అల్లర్లు లేదా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని రౌడీషీటర్లను హెచ్చరించారు.

ముఖ్యంగా పాత నేర చరిత్ర ఉన్న వ్యక్తులు పోలీసుల నిఘాలో ఉంటారని, పండుగను ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, గొడవలకు దిగినా లేదా ఇతరులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

అదేవిధంగా మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో హంగామా చేయడం, యువతను రెచ్చగొట్టడం, గణేష్ మండపాల వద్ద గొడవలకు పాల్పడటం, ఊరేగింపుల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు.




పండుగ సందర్భంగా ఎలాంటి వివాదాలు, ఘర్షణలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని సూచించారు.

గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా, పోలీసుల సూచనలు మరియు నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ తెలిపారు.



ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

పండుగ సందర్భంగా పోలీస్ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వినాయక చవితి మరియు నిమజ్జనం కార్యక్రమాలను ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ కోరారు.

# పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు. "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్ (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది" అని అమిత్ షా అన్నారు. 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారతే మా లక్ష్యం. అందుకే డ్రగ్స్ అక్రమ రవాణా, నిధుల సమీకరణ నుంచి పునరావాసం వరకు మొత్తం మాదక ద్రవ్యాల నెట్?వర్క్?ను నిర్మూలించడానికి కేంద్రం ఒక పక్కా వ్యూహాన్ని అవలంబిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌లను (ఏఎన్‌టీఎఫ్) ఏర్పాటు చేశాం. స్థానిక పోలీసులను జాతీయ వ్యూహంతో అనుసంధానించాం. అంతేకాదు మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో కేడర్?ను పునర్వ్యవస్థీకరించి, దాని సిబ్బందిని, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా బలోపేతం చేశామని అమిత్?షా చెప్పారు. "మా ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధక ప్రచారం చేస్తుంది. అవగాహన, చికిత్స, కౌన్సిలింగ్, పునరావాసం, జీవనోపాధి అవకాశాలను అనుసంధానిస్తాం. అంతేకాదు డ్రగ్స్?కు బానిసలైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికి 1933 మానస్ హెల్ప్?లైన్?ను ప్రవేశపెట్టాం. ఈ రాజకీయ సంకల్పం, సమన్వయంతో కూడిన చర్యలతో 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్?ను సాధించడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది" అని అమిత్? షా స్పష్టం చేశారు.



**మా పాలనలో కశ్మీర్ ప్రశాంతం!**

ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని అమిత్ షా అన్నారు. అందుకే ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తూ, ప్రగతి పథంలో పయనిస్తోందని అన్నారు. ఆర్టికల్? 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాద భావనలు తగ్గాయని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

**నక్సలిజం ఇప్పుడు గతమైపోయింది!**

ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన నక్సలిజం ఇప్పుడు గతంగా మారిపోయిందని అమిత్? షా అన్నారు. "తిరుపతి నుంచి పశుపతినాథ్ వరకు 'రెడ్ (మావోయిస్టు) కారిడార్?' నిర్మించాలని కలలు కన్నవారు, నేడు ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతిలో చేరారు. ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నాయి. అక్కడ 11వేల మందికి పైగా యువకులు ఆయుధాలు విడిచిపెట్టారు. మేము కన్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. మాదక ద్రవ్యాల ముప్పును కూడా అదే పద్ధతిలో ఎదుర్కొంటాం" అని అమిత్ షా స్పష్టం చేశారు.

**పరారీలో ఉన్న నేరస్తులను వెనక్కి రప్పిస్తాం!**

2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్?వర్క్?లను ధ్వంసం చేయడం, 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడమే కేంద్రం లక్ష్యమని అమిత్ షా చెప్పారు. మార్చి 2029 నాటికి 100 జాతీయ మరియు అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం మరియు 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడం కేంద్రం లక్ష్యమని షా చెప్పారు. విదేశాల్లో దాక్కున్న, పరారీలో ఉన్న నేరస్తులను తిరిగి తీసుకురావడం కోసం తమ ప్రభుత్వం మిషన్?-మోడ్ విధానంతో ముందుకు వెళ్తోందని అన్నారు. 2019 జులై నుంచి 2026 జులై మధ్య కాలంతో 36 దేశాల నుంచి 274 మంది మోస్ట్ వాంటెడ్? నేరస్థులను భారతదేశానికి తిరిగి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో విధ్వంసం

## ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల



**కోరుట్ల రూరల్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పల్లెలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అధ్వాన స్థితికి చేరుకున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ఐలాపూర్ లాపూర్ గ్రామంలో పల్లెల విద్యాభివృద్ధి, పడకేసిన పారిశుధ్యానికి నిరసనగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ వైఫల్యాలను, పల్లెల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. దేశంలో దాదాపు 6.5 లక్షల గ్రామాలు ఉంటే, ఉత్తమ గ్రామాల విభాగంలో కేంద్రం ప్రకటించిన 40 అవార్డుల్లో ఏకంగా 13 అవార్డులు (33 శాతం) సాధించి తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. నాడు కేసీఆర్ నాయకత్వంలో 'పల్లె ప్రగతి' ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసి పరిశుభ్రతకు పెద్దపీట వేశారని కొనియాడారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వాటా నిధులు రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో పల్లె ప్రకృతి వనాలు ఎండిపోయి, పారిశుధ్యం లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నాటిన 250 కోట్ల మొక్కలను సంరక్షించాల్సింది పోయి, అభివృద్ధి పనుల పేరిట చెట్లను విచక్షణారహితంగా నరికివేస్తున్నారని ఆరోపించారు. 420 హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్కు ప్రజలే బుద్ధి చెప్తాన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వాలన్నారు. ?తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి పల్లెల అభివృద్ధిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మండల అధ్యక్షుడు నత్తి రాజ్ కుమార్. నియోజకవర్గం బి ఆర్ ఎస్ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు

## ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ముత్యాల బలరాం రెడ్డి



**ధర్మారం :** ప్రజలను మోసగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన పాలన చేస్తుందని నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల విఫల పాలనపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ఊరూరా ఆదివారం కాంగ్రెస్ ఎన్నికల గ్యారెంటీ కార్డులను ఊరూరా పంపిణీ చేశారు. ధర్మారం మండల కేంద్రంలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ బలరాం రెడ్డి, పార్టీ పట్టణ శాఖ మాజీ అధ్యక్షుడు తుమ్మల రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నాయకులు బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలరాం రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క బతకాన్ని సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను మోసగించిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన సీఎం రేవంత్ రెడ్డి పొద్దున లేస్తే కేవలం మాజీ సీఎం కేసీఆర్ పైనే ఆరోపణలు చేస్తూ ప్రజా పాలన పేరుతో దగా పాలన చేస్తున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ఆ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని బలరాం రెడ్డి హెచ్చరించారు. నంది మేడారంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో ధర్మారం మాజీ ఎంపీటీసీ కాంపల్లి చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆవులత, నాయకులు దేవి నలిని కాంత్, దేవి వంశీకృష్ణ, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, సల్వాజీ మాధవరావు ,గంధం తిరుపతి, అమరపల్లి నారాయణ, వేల్పుల కుమార్, కాంపల్లి అపర్ణ, ఈర్ల వనిత, కల్లేపల్లి లింగయ్య, ఆవుల వేణు, గాండ్ల నర్సయ్య, అయితే వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల జోలికొస్తే ఊరుకోం..

## పోలీసులకు మాజీ మంత్రి పువ్వాడ హెచ్చరిక




**జూలూరుపాడు :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నేతల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో విధులు నిర్వహించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కొందరు పోలీసులు హింసను ప్రేరేపించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రస్తుతం అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి, తప్పుడు చర్యలకు పాల్పడుతున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తప్పుడు పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సరైన విధులు నిర్వహించి తగిన రీతిలో పనిచేయాలని పోలీసులకు హితవు పలికారు.

# భీమారం కథలాపూర్ మండలాల్లోని గ్రామాల్లో కోతులు.. కుక్కలు దోమల బెడద!

## - పడకేసిన పారిశుధ్యం.. దోమల స్వైరవిహారం
## - పంచాయతీ పాలన అస్తవ్యస్తం - ప్రజల ఆరోగ్యంతో చెలగాటం




మన మీ వార్త
సెప్టెంబర్ 06 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం, కథలాపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కోతులు, వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉండగా.. రాత్రి వేళల్లో దోమలు, ఈగల స్వైరవిహారంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు.

**చెత్త కుప్పలు.. మురుగు కాల్వలు!**

గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయిందని, మురుగు కాల్వల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దుర్వాసన, దోమల సమస్య విపరీతంగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు.

**కోతుల బెడద**

ఇళ్ల పరిసరాల్లో కోతుల సంచారం పెరిగిపోవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి దారి వెంట నడవడానికి పిల్లలు మహిళలు వృద్ధులు భయపడే పరిస్థితి నెలకొంది
ఇక పురాతన కాలం పెంకుటిల్లు ల యజమానులు బాధలు వర్ణనాతీతం ఇల్లు పీకి పందిరి వేసే పరిస్థితి ఏర్పడింది

**వీధి కుక్కల హల్‌చల్**

ఉదయం, సాయంత్రం వేళల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలతో చిన్నారులు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**దోమల స్వైరవిహారం**

నిల్వ నీరు, మురుగు కాల్వలు నిర్వహణ అస్తవ్యస్తంగా, దారుల వెంట చెత్త కుప్పల కారణంగా దోమల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని వైరల్ జ్వరాలతో స్థానికంగా ఉండే ప్రైవేటు ఆసుపత్రులు డెంగ్యూ మలేరియా వైరల్ జ్వరాలతో కిటకిటలాడుతున్నాయి. కోరుట్ల లోని కొన్ని ఆసుపత్రుల్లో దాదాపు 50 వరకు పేషెంట్లు డెంగ్యూ కేసులతో భర్తీ అయ్యారని అనవసరంగా ఆరోగ్యంతో పాటు రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని స్థానికుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

**స్థానిక పంచాయతీ కార్యదర్శి అధికారుల పర్యవేక్షణ ఏది?**

పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల డిమాండ్**

ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని
మురుగు కాల్వలను వెంటనే శుభ్రం చేయాలని
చెత్తను ప్రతిరోజూ తొలగించేలా చర్యలు తీసుకోవాలని
దోమల నివారణకు అవసరమైన అంటమాలజీ బ్లీచింగ్ పౌడర్ చర్యలు చేపట్టాలని వీధి కుక్కలు కోతుల బెడద సమస్యకు సంబంధిత శాఖలతో సమన్వయంతో పరిష్కారం చూపాలని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా, మండల స్థానిక గ్రామాల్లో ఉన్న కార్యదర్శి అధికారులు తక్షణమే స్పందించి గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కుప్పకూలిన హాస్టల్ భవనం



దేశ రాజధానిలో ఘోర విషాదం జరిగింది. దిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సత్య నికేతన్‌లో ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఇందులో బాలుర పీజీ వసతి గృహం నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. భవన శిథిలాల కింద పలువురు విదార్థులు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకున్నారు, ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బేస్‌మెంట్‌తో పాటు ఐదు అంతస్తులు ఉన్న ఈ భవనం సుమారు 50 ఏళ్ల క్రితం నాటిది. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఒక్కసారిగా భవనం కుప్పకూలింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో బేస్‌మెంట్‌లో నీరు చేరి పునాది బలహీనపడటంతోనే భవనం కూలిపోయి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. భవనం కూలిన వెంటనే దిల్లీ పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్, దిల్లీ ఫైర్ సర్వీస్, డీడీఎంఏ బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. అగ్నిమాపక వాహనాలు, క్యాట్స్ అంబులెన్సులను రంగంలోకి దించారు.
రెస్క్యూ బృందాలు శిథిలాలను తొలగిస్తూ బాధితుల కోసం గాలింపు చేపట్టాయి. ఇప్పటివరకు 8 మందిని బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు ఆస్పత్రికి తరలించే సమయానికే మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రెస్క్యూ చర్యల్లో గాయపడిన ఓ సిబ్బందికి చికిత్స అందించి డిశ్చార్జి చేశారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు.

**విద్యార్థులతో నిండే ప్రాంతం**

సత్య నికేతన్ ప్రాంతంలో ఇరుకైన వీధుల వెంట అనేక పీజీ వసతులు, హోటళ్లు, తినుబండారాల దుకాణాలు ఉన్నాయి. దిల్లీ యూనివర్సిటీకి చెందిన పలు కళాశాలలు సమీపంలోనే ఉండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ నివసిస్తుంటారు. స్థానిక దిల్లీ పోలీసు సిబ్బంది రాజెన్ ఛెత్రి తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనంలో సుమారు 15 గదులు ఉండేవి. ఒక్కో గదిలో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ఉండేవారు. కేరళ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఇక్కడ ఉండేవారని తెలిపారు. మోతీలాల్ నెహ్రూ కాలేజ్, ఆత్మారామ్ సనాతన్ ధర్మ కాలేజ్, శ్రీ వెంకటేశ్వర కాలేజీల్లో చదివే విద్యార్థులు ఈ పీజీలో ఉండేవారని, ఒక్కో బెడ్‌కు సుమారు రూ.12 వేల వరకు అద్దె చెల్లించేవారని చెప్పారు.

**ఘటనాస్థలికి సీఎం, ఎల్‌జీ**

ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, లెఫ్టినెంట్ గవర్నర్ తారన్‌జీత్ సింగ్ సంధు, పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఎంపీ బాన్సురీ స్వరాజ్ ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పక్కనే ఉన్న భవనాన్ని ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. దిల్లీ సీఎంతో పాటు పోలీస్ కమిషనర్, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ జనరల్‌తో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా తన గోవా పర్యటనను కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

**భవన యజమాని కోసం గాలింపు**

'హాస్టల్ డేజ్' పేరుతో ఈ భవనంలో పీజీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భవనం యజమాని గురుగ్రామ్‌లో ఉంటున్నట్లు వెల్లడించారు. ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. భవనం యజమాని ఆచూకీ కోసం ఏడు నుంచి ఎనిమిది ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి

## ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

**భారత్ అధికారిక పటాల ప్రకారమే ఉండాలి**

**జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను భారత అధికారిక పటం ప్రకారమే చూపాలని భారత్ స్పష్టీకరణ**

**తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడి**

వివిధ దేశాలు, ఖండాల విస్తీర్ణాన్ని మరింత కచ్చితంగా తెలిపేలా ఐక్యరాజ్యసమితి ఆమోదించిన ప్రపంచ పటానికి సంబంధించి భారత్? కీలక స్పష్టీకరణ ఇచ్చింది. సరికొత్త ప్రపంచ పటంలో కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్?లను భారత అధికారిక మ్యాప్ ప్రకారమే చూపించాలని స్పష్టం చేసింది. దేశ భూభాగాన్ని తప్పుగా లేదా తప్పుదోవ పట్టించేలా చిత్రీకరిస్తే దాన్ని అంగీకరించబోమని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సహా భారత సార్వభౌమ భూభాగాన్ని దేశ అధికార పటం ప్రకారమే చూపాల్సి ఉంటుంది. భారత భూభాగాన్ని తప్పుగా లేదా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చిత్రీకరించడం తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. భారత సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై దేశ వైఖరి స్పష్టమైనది, స్థిరమైనది. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది కాదు. ఖండాల భూభాగాలను వాటి సాపేక్ష పరిమాణాలకు అనుగుణంగా చూపించే ఈక్వల్-ఏరియా మ్యాప్ ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ప్రాథమిక సూత్రానికే మద్దతు ఇచ్చాం. అంతేకానీ ఏదైనా ఒక నిర్దిష్ట ప్రపంచ పటం, ప్రొజెక్షన్ లేదా దేశాల సరిహద్దుల చిత్రణను ఆమోదించినట్లు కాదు. ఈ తీర్మానం ఏదైనా నిర్దిష్ట ప్రపంచ పటాన్ని అధికారికంగా స్వీకరించడం లేదా దానికి ధ్రువీకరణ ఇవ్వడం లేదు. అంతర్జాతీయ సరిహద్దులు, వివాదాస్పద ప్రాంతాలు, ప్రాంతాల పేర్లు వంటి రాజకీయ కార్టోగ్రఫీ అంశాలను కూడా ఇది పరిష్కరించదు' అని రణధీర్? జైస్వాల్ తెలిపారు.

పటాల రూపకల్పనపై ప్రపంచవ్యాప్తంగా చర్చ

ప్రపంచ పటాల్లో ఖండాల పరిమాణాలు, ఆకృతులను ఎలా చూపించాలన్న అంశంపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సంప్రదాయ మర్కేటర్ ప్రొజెక్షన్‌లో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవ పరిమాణం కంటే పెద్దవిగా కనిపిస్తాయన్న విమర్శలు ఉన్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా ఖండాల విస్తీర్ణాలను సాపేక్షంగా ఖచ్చితంగా చూపించే ఈక్వల్-ఏరియా ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తాజా యూఎన్ తీర్మానం తీసుకొచ్చారు. ఇది సెప్టెంబర్ 4న ఆమోదం పొందింది.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# ఉభయసభల్లో ఎండగట్టాలి

-మొదటిపేజీ తరువాయి

కౌన్సిల్ సమావేశాల్లో ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలని ఆదేశించారు. సమావేశంలో తన గురించి ఎక్కువ మాట్లాడే ప్రయత్నం చేస్తారని, పట్టించుకోకూడదని పేర్కొన్నారు.




**అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారు**

తమ ప్రభుత్వం పోవడం ఖాయమని కాంగ్రెస్ నేతలకు అర్థమైందన్న కేసీఆర్, అందువల్లనే అడ్డగోలు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పాలన చేతకాకే సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని, అలాంటి వారితో చర్చలకు అసెంబ్లీకి రావాలా అని నిలదీశారు. తన చావు కోరుతూ పదేపదే స్పీచ్‌లు ఇస్తున్నారని, అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని, శాసనసభ, మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాలను ఎవరూ తేలిగ్గా తీసుకోవద్దని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఉభయసభల్లో ఎండగట్టాలని, స్పీకర్ పక్షపాత ధోరణి, అప్రజాస్వామిక విధానాలు ఎండగట్టాలని, ఉభయసభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆదేశించారు. అసెంబ్లీలో ప్రజల అజెండానే బీఆర్ఎస్ అజెండాగా ఉండాలని స్పష్టం చేశారు.

**సర్కారుపై సత్తా చూపాలి**

సీఎంతో పాటు కాంగ్రెస్ విధానాలు, పనితీరును ఎండగట్టాలని కేసీఆర్ ఆదేశించారు. భూదందాలు, భూమాఫియా కొనసాగుతోందని, భూములను నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారు? ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్కారు వైఖరిని అసెంబ్లీ సమావేశాల్లో నిలదీయాలని, కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీ తెలంగాణకు చేసింది, చేస్తోంది శూన్యమని విమర్శించారు. ఢిల్లీలో జెన్ జీ ఆందోళన ప్రభావం బీజేపీపై పడిందని, అధిగమించేందుకు నియోజకవర్గాల పునర్విభజన చేస్తారన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ పోరాడితే ప్రభుత్వం డిఫెన్స్‌లో పడేలా ఉండాలన్నారు. మండలిలో మెజార్టీ ఉందని, సర్కారుపై సత్తా చూపాలని, తిట్లనే నమ్ముకునే వారుండే సభకు వెళ్లనక్కర్లేదని చాలా మంది చెప్పారని కేసీఆర్? వెల్లడించారు.

**అవిశ్వాస తీర్మానానికి వెనకాడం**

ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్న హరీశ్‌రావు కాళేశ్వరంపై శాసనసభలో మాట్లాడాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. కాళేశ్వరం, రంగారెడ్డి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ ప్రత్యక్ష కార్యాచరణ ఉంటుందని, త్వరలో లక్షలాది మందితో కేసీఆర్ ప్రత్యక్ష కార్యాచరణ చేస్తారని పేర్కొన్నారు. అన్ని విషయాల్లో విఫలమైనవారే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బూతులు తిడుతున్న సభకు కేసీఆర్ రానక్కర్లేదని తామంతా చెప్పామని, తగిన సమయం ఇవ్వకపోతే స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి వెనకాడమని హెచ్చరించారు. నెలపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో డిమాండ్ చేస్తామని స్పష్టం చేశారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను అడుగుతామని, కాంగ్రెస్ పార్టీ ద్రోహాలు, 22ఏ అంశంపై అసెంబ్లీలో నిలదీస్తామని పేర్కొన్నారు.

**త్వరలో పాదయాత్ర చేస్తా**

కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన అని చెప్పారు. కాంగ్రెస్‌కు నూకలు చెల్లాయని అర్థమైపోయిందని, అందుకే ఆ పార్టీ నేతలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని చెప్పారు.

"త్వరలో పాదయాత్ర చేస్తాను. నేను అసెంబ్లీకి రావాలో, వద్దో మీరే చెప్పండి. శాసనసభ, శాసన మండలిలో జరిగే ప్రతి చర్చలో మాట్లాడాలి. స్పీకర్ పక్షపాత వైఖరి చూపిస్తే ఎండగట్టాలి. ప్రతిపక్షంలో ఉన్న మనకు సంఖ్యాబలమే ముఖ్యం. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఆ విషయం అసెంబ్లీలో చెప్పే బాధ్యత ప్రతిపక్ష ఎమ్మెల్యే లుగా తీసుకోవాలి. ఉభయ సభలలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. పాలన చేతగాక బూతులు మాట్లాడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు.

**ప్రాజెక్టుల దగ్గరికి వెళ్దాం**

త్వరలో లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతలు ప్రాజెక్టుల దగ్గరికి వెళ్దామని కేసీఆర్ చెప్పారు. "ఆ బూతుల వీరుడు చర్చలకు అసెంబ్లీకి రమ్మంటున్నారు.. అవసరమా..? నా చావు కోరుతూ పదేపదే స్పీచులు.. అసెంబ్లీకి రావాలని ధర్నాలు. ఉభయ సభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. అసెంబ్లీలో ప్రజల అజండానే బీఆర్ఎస్ అజెడాగా ఉండాలి. రేవంత్ రెడ్డి బయట, అసెంబ్లీలో చిల్లర బూతు మాటలు మాటాడుతు న్నాడు. పాలన చాతకాకే రేవంత్ బూతుపురాణం. కాంగ్రెస్ ది థర్డ్ క్లాస్ పాలన" అని కేసీఆర్ చెప్పారు. కాగా, సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఏయే అంశాలపై ప్రశ్నించాలన్న అంశాలపై కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ హామీలు, పెండింగ్ పథకాలు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అసెంబ్లీలో నిలదీసే అవకాశం ఉంది" అని కేసీఆర్ అన్నారు.

# ప్రయాణికులకు గుడ్ న్యూస్

# మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి ఉమ్మడి పాస్

హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్, ఆర్టీసీ బస్సు ప్రయాణానికి ఉమ్మడి పాస్?ను వెంటనే ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా నెలవారీ, రోజువారీ పాస్ లను జారీ చేయడానికి ఏర్పాట్లు చేయాలని మెట్రో, ఆర్టీసీ అధికారులకు స్పష్టం చేశారు. బేగంపేట్ మెట్రో రైల్ భవన్?లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇవాళ హెచ్ఎంఆర్ఎల్, టీజీఎస్ఆర్టీసీ, విద్యుత్ శాఖ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.




**విస్తరణ పనులు వేగవంతం చేయాలి**

హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, మెట్రో అదనపు ఎండీ అజిత్ రెడ్డి, జాయింట్ ఎండీ శివేంద్ర ప్రతాప్ ఇప్పటి వరకు హైదరాబాద్ మెట్రో మొదటి, రెండవ దశల్లో చేపట్టిన వివిధ చర్యలను సీఎస్?కు వివరించారు. పాతనగరంలో (ఓల్డ్ సిటీ) 7.5 కిలోమీటర్ల మెట్రో కారిడార్ కోసం రోడ్ విస్తరణ పనుల తాజా స్థితిగతులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. జనరల్ కన్సల్టెన్సీ నియామకానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రస్తుత స్థితిని అధికారులు వివరించారు. విస్తరణ పనులు వేగవంతం చేయాలని, త్వరితగతిన మెట్రో పనులు ప్రారంభం కావాలని సీఎస్ ఆదేశించారు.

**వెంటనే పాస్‌ల విధానాన్ని అమలు చేయాలి**

అనంతరం సీఎస్ సంజయ్ జాజు బేగంపేట్ నుంచి పారడైజ్ వరకు మెట్రో రైల్?లో ప్రయాణించారు. ఆయనతో పాటు ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి కూడా ప్రయాణం చేశారు. స్టేషన్లలో వాణిజ్య సముదాయాలను, పార్కింగ్ స్థలాలను ఆయన పరిశీలించి, వాటిని మరింత అభివృద్ధి చేయడానికి తగు సూచనలు చేశారు. ప్రయాణికులకు అందుతున్న సేవలను పరిశీలించారు. మెట్రో ఆర్టీసీ ప్రయాణీకులకు ఉమ్మడి పాస్ జారీ చేయడానికి సాంకేతికపరంగా సిద్ధంగా ఉన్నామని ఆదేశించిన తక్షణమే అమలు చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎల్ అండ్ టీ, హైదరాబాద్ మెట్రో రైల్, ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఉమ్మడి చార్జీలను త్వరితగతిన ఖరారు చేసి వెంటనే పాస్?ల విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.

**ఎలివేటెడ్ కారిడార్లను పరిశీలించిన సీఎస్**

ప్యారడైజ్ జంక్షన్ వద్ద ఉన్న ఎలివేటెడ్ కారిడార్, ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఎస్‌హెచ్-1 (రాజీవ్ రహదారి)పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌లు అందుబాటులోకి వస్తే ప్యారడైజ్, సికింద్రాబాద్, బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ తదితర ప్రాంతాల మధ్య రవాణా కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని సంజయ్ జాజు పేర్కొన్నారు. ఉత్తర హైదరాబాద్ ప్రాంతం నుంచి ఓఆర్ఆర్?కు వేగవంతమైన అనుసంధానం ఏర్పడటంతో పాటు, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఈ కారిడార్లు దోహదపడతాయన్నారు. ప్యారడైజ్ జంక్షన్ వద్ద ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్లను సీఎస్ పరిశీలించారు. సర్ఫరాజ్ అహ్మద్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రతిపాదిత కారిడార్ల అలైన్‌మెంట్, కనెక్టివిటీ, భూసేకరణ, మౌలిక వసతుల అవసరాలను ఆయన పరిశీలించారు.

**కారిడార్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలి**

ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫార్మ్ రోడ్ వరకు ఎన్‌హెచ్-44పై, ప్యారడైజ్ నుంచి బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ మీదుగా ఓ.ఆర్.ఆర్ జంక్షన్ వరకు ఎస్‌హెచ్-1 (రాజీవ్ రహదారి)పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌లకు సంబంధించిన ప్రణాళికలను అధికారులు సంజయ్ జాజుకు వివరించారు. ప్రత్యేకించి సికింద్రాబాద్--బొల్లారం-శామీర్‌పేట్ మార్గంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కారిడార్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సీఎస్ అధికారులకు స్పష్టం చేశారు.

ఈ కారిడార్లతో ప్యారడైజ్, బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, ప్రయాణ సమయాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రాజెక్టు అమలులో భూసేకరణ, యుటిలిటీల మార్పిడి, వివిధ శాఖల మధ్య సమన్వయం, అవసరమైన అనుమతులు తదితర అంశాలను వేగంగా పరిష్కరించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎలివేటెడ్ కారిడార్లతో పాటు మెట్రో రైలు, ప్రధాన రహదారులు, ఓఆర్ఆర్ మధ్య మెరుగైన అనుసంధానం ఏర్పడేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు.

## బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయింది

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు.. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వాడీవేడిగా అసెంబ్లీ

-మొదటిపేజీ తరువాయి

సిద్ధమవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇచ్చేందుకు చర్చకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, హామీల అమలు, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. దీంతో రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం ఉందని అధికారం పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కొత్త బిల్లుల ఆమోదం**

ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉండే అవకాశం ఉంది.

**అధికారులకు ఆదేశాలు జారీ**

అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం

-మొదటిపేజీ తరువాయి

భగవాన్ మహావీరుడి సందేశమైన 'పరస్పరోపగ్రహో జీవానామ్' అనే సూక్తికున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. 'జీవులన్నీ పరస్పర మద్దతు, సహకారంతో ముడిపడి ఉంటాయి' అని దీని అర్థమని, ఈ సూక్తిని స్థూపంపై చెక్కారని తెలిపారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో హింస, ఘర్షణలు కొనసాగుతున్న తరుణంలో పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం అనే సందేశం ఎంతో అవసరమని ఆయన నొక్కిచెప్పారు.

భారత్ ఎల్లప్పుడూ అహింసా మార్గాన్నే అనుసరించిందని, కశ్మీర్‌లో హింసకు ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అహింస అనేది బలహీనత కాదని, అదొక గొప్ప బలమని అన్నారు. అహింసా స్థూపం ఏర్పాటుకు చొరవ తీసుకోవడం ద్వారా 'నారీశక్తి' స్ఫూర్తిని, మహిళా నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ఇది ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జైన సమాజ మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలే అభివృద్ధికి చోదకశక్తిగా నిలుస్తున్నారని, శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీశక్తి వందన్ అధినియమ్' ఇందుకు నిదర్శనమని తెలిపారు. హైదరాబాద్ విభిన్న సంస్కృతులకు నిలయమని, నగరం సాధిస్తున్న ప్రగతి వెనుక ఈ వైవిధ్యమే కీలక శక్తిగా ఉందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మహానగర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధిలో జైన, బ్రాహ్మణ, మహేశ్వరి వంటి వర్గాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధితో పాటు వారసత్వం) అనే స్ఫూర్తితో 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో హైదరాబాద్ ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న స్వార్థ శక్తులను ఓడించడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. నేటి యువత (జెన్-జీ) సాంకేతికతతో ప్రపంచాన్ని జయించాలని, అదే సమయంలో భారతీయ సాంస్కృతిక విలువలను ఎన్నడూ విస్మరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కె. విశ్వేశ్వర్ రెడ్డి, జైన సమాజ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు

## రోడ్లపైనే పోతున్న ప్రాణాలు

## కోర్టు ఆదేశాలు పాటించని మున్సిపల్ యంత్రాంగం




ఫుట్‌పాత్‌లు, రోడ్లపై నుంచి ఆక్రమణలను తొలగించాలని రాష్ట్ర హైకోర్టు మున్సిపల్ అధికారులను గతంలోనే ఆదేశించింది. కేవలం ఆక్రమణలను కూల్చివేయడమే కాకుండా, తిరిగి ఆక్రమణలు జరగకుండా గ్రిల్స్ ఏర్పాటు చేసి ఫుట్‌పాత్‌లను పునరుద్ధరించాలని న్యాయమూర్తులు తన ఆదేశాల్లో పేర్కొన్నారు. అయినా మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోంది. కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పుడు హడావిడిగా చర్యలు చేపట్టడం, తర్వాత ఆ ప్రయత్నాన్ని విరమించడం అధికారులకు అలవాటుగా మారింది. దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ ఏమిటంటే, మూడు నెలల క్రితం జీహెచ్?ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ కార్పొరేషన్లు ప్రారంభించిన ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గత నెల రోజులుగా నిలిచిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 13, మే 4, జూన్ 23 తేదీలలో ఫుట్‌పాత్ ఆక్రమణల విషయంలో కోర్టు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది. తమ ఆదేశాలు అమలు కాలేదని అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాలేదని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

**తిరిగి పుట్టుకొస్తున్న ఆక్రమణలు :**

ఖైరతాబాద్‌లోని షాదాన్ కాలేజీ, చింతల్ బస్తీ మధ్య రోడ్డు ఆక్రమణలను తొలగించి, రోడ్డు అంచుల వరకు సీసీ (సిమెంట్ కాంక్రీట్) రోడ్డును నిర్మించినప్పటికీ, క్రమంగా ఆక్రమణలు మళ్లీ కనిపించడం మొదలయ్యాయి.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రెజిమెంటల్ బజార్ ప్రాంతాలలో, జీహెచ్?ఎంసీ అధికారులు ఆక్రమణలను తొలగించిన కొద్ది రోజులకే వాణిజ్య కార్యకలాపాలు మళ్లీ మొదలయ్యాయి. గాంధీ హాస్పిటల్, కాచిగూడ క్రాస్‌రోడ్స్, సుల్తాన్ బజార్ రోడ్డు, పాతబస్తీలోని చార్మినార్, పత్తర్‌గట్టి, చెట్టా బజార్ రోడ్ల వంటి ప్రాంతాలలో గతంలో తొలగించిన దుకాణాలు మళ్లీ వెలిశాయి.

**రూ.వేలల్లో ఫీజుల వసూలు :**

అల్వాల్ సర్కిల్ డైరీ ఫామ్ రోడ్‌లోని డీ-మార్ట్ జంక్షన్ వద్ద, రోడ్డుపై చిన్న స్టాల్ ఏర్పాటు చేయడానికి రూ.25,000 చెల్లించాల్సి ఉంటుంది. మొబైల్ కిచెన్ వాహనాన్ని పార్క్ చేయడానికి రూ.30,000 ఖర్చవుతుంది. అలాగే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు అద్దెగా రూ.50,000 వసూలు చేస్తున్నారు.

మణికొండ, నార్సింగి, పుప్పాల్‌గూడ వంటి ప్రాంతాలలో దుకాణదారులు రోడ్డు స్థలాన్ని అద్దెకు ఇస్తున్నారు. టీ స్టాల్స్, పాన్ షాపులు లేదా తోపుడు బండ్ల కోసం రూ.15,000 అద్దె వసూలు చేస్తుండగా, మొబైల్ క్యాంటీన్లకు రూ.30,000 అద్దె విధిస్తున్నారు.

అమీర్‌పేటలో ఫుట్‌పాత్ స్థలం ధర ఎక్కువ. అక్కడ టిఫిన్ షాపులు, టీ స్టాల్స్ లేదా పాన్ షాపులను ఏర్పాటు చేయడానికి నెలకు రూ.30,000 అద్దె వసూలు చేస్తున్నారు.

**పాదాచారులకు ప్రమాదం**

రోడ్ల ఆక్రమణల కారణంగా, పాదాచారులు ప్రధాన రహదారిపై నడవాల్సి వస్తోంది. దీనివల్ల వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కొందరు అధికారులు నెలవారీ లంచాలు తీసుకుంటూ ఈ ఆక్రమణలకు సహకరిస్తున్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలో రాజకీయ జోక్యం కూడా ఉంది. పేదలకు జీవనోపాధి కల్పిస్తున్నామనే ముసుగులో స్థానిక నాయకులు ఫుట్‌పాత్ స్థలాలను అద్దెకు ఇస్తుంటారు.

# బిజినెస్

## భారీగా బ్యాంకు ఉద్యోగాలు..

దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగార్థులకు తీపి కబురు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026--27లో సుమారు 11,000 నుంచి 12,000 మంది ఉద్యోగులను నియమించుకోవాలని బ్యాంకు లక్ష్యంగా




పెట్టుకుంది. ఈ విషయాన్ని ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. క్లరికల్, ఆఫీసర్ కేడర్లలోనే ప్రధానంగా నియామకాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నియామకాల సంఖ్యలో కొంత మార్పు ఉండొచ్చని శెట్టి పేర్కొన్నారు. ఉద్యోగుల పదవీ విరమణలు, బ్యాంకు అవసరాలను బట్టి తుది సంఖ్య నిర్ణయిస్తామని, అయితే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి దాదాపు 12 వేల నియామకాలు ఉండొచ్చని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి నియామకాలు తగ్గడానికి ప్రధాన కారణం ఐటీ విభాగంలో గతేడాది మాదిరిగా పెద్ద సంఖ్యలో నిపుణులు అవసరం లేకపోవడమేనని ఆయన తెలిపారు.

### గతేడాది 25,633 మందికి ఉద్యోగాలు

2025--26 ఆర్థిక సంవత్సరంలో ఎస్బీఐ మొత్తం 25,633 మందిని నియమించుకుంది. ఇందులో 4,640 మంది అధికారులు, 19,340 మంది అసోసియేట్లు, 1,653 మంది కాంట్రాక్ట్ సిబ్బంది ఉన్నారు. ముఖ్యంగా సుమారు 1,500 మంది స్పెషలిస్ట్ ఐటీ అధికారులను గతేడాది నియమించినట్లు శెట్టి చెప్పారు. మార్చి 2026 నాటికి ఎస్బీఐ మొత్తం ఉద్యోగుల సంఖ్య 2.45 లక్షలకు పైగా ఉంది.

### మరో 250 శాఖలు రావొచ్చు

ఉద్యోగ నియామకాలతో పాటు బ్యాంకు శాఖల నెట్‌వర్క్‌ను కూడా విస్తరించేందుకు ఎస్బీఐ సిద్ధమవుతోంది. కొత్త కాలనీలు ఏర్పడుతున్న ప్రాంతాలు, వాణిజ్య కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఇంకా బ్యాంకింగ్ సేవలకు అవకాశం ఉందని శెట్టి తెలిపారు. కొన్ని శాఖలను హేతుబద్ధీకరించినప్పటికీ, నెట్‌గా ఏటా 200 నుంచి 250 శాఖలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.

# 11 కంపెనీలు.. 7,055 కోట్లు..

## ఈ వారం ఐపీఓలు ఇవే

ప్రైమరీ మార్కెట్‌లో ఈ వారమూ పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగనుంది. 11 కంపెనీలు మొత్తం రూ.7,055 కోట్ల నిధుల సమీకరించనున్నాయి. సెప్టెంబర్ 7-15 మధ్య దలాల్ స్ట్రీట్‌లో ఈ ఐపీఓలు సందడి చేయనున్నాయి. ఇందులో రెంటోమోజో, కరమ్‌తర ఇంజినీరింగ్, కనోహర్ ఎలక్ట్రికల్స్ వంటి కంపెనీలు ఉన్నాయి. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నాయి. ఐపీఓ నిధులను వ్యాపార విస్తరణకు, రుణాల చెల్లింపులకు, ఇతర కార్పొరేట్ అవసరాలకు పలు కంపెనీలు వినియోగించనున్నాయి. ఇక ఆ వివరాలను పరిశీలిస్తే..

### ఎస్‌బీఐలో కొత్తగా 12 వేల నియామకాలు!

ప్రణవ్ కన్‌స్ట్రక్షన్స్ సెప్టెంబర్ 7న పబ్లిక్ ఇష్యూకు రానుంది. రూ. 351 కోట్ల నిధులను సమీకరించనుంది. సెప్టెంబర్ 9న ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. ఒక్కో షేరు ధర 118-124గా కంపెనీ నిర్ణయించింది.

కనోహర్ ఎలక్ట్రికల్స్ సెప్టెంబర్ 8న ఐపీఓకు వస్తోంది. రూ.1,056 కోట్ల నిధులను సమీకరించనుంది. ధరల శ్రేణి 601-632.

ప్రసోల్ కెమికల్స్ కూడా సెప్టెంబర్ 8న ఐపీఓకు రానుంది. ధరల శ్రేణి రూ.643-676గా కంపెనీ నిర్ణయించింది. రూ.500కోట్ల నిధులను సమీకరించనుంది. రూ.80 కోట్ల తాజా షేర్లు, రూ. 420 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయించనున్నారు.

గ్లాస్ వాల్ సిస్టమ్స్ (ఇండియా) ఐపీఓ సెప్టెంబర్ 8న రూ.428 కోట్ల నిధుల సమీకరణకు ఐపీఓకు వస్తోంది. ఒక్కో షేరు ధర రూ.172-182గా కంపెనీ నిర్ణయించింది.

రెంటోమోజో సెప్టెంబర్ 9న ఐపీఓకు వస్తోంది. ఒక్కో షేరు ధర రూ.384-404 కంపెనీ నిర్ణయించింది. రూ.1,256 కోట్ల నిధులను సమీకరించనుంది. రూ.150 కోట్ల తాజా షేర్లు, రూ.1,106 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఉండనున్నాయి.




కరమ్‌తర ఇంజినీరింగ్ రూ.875 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంగా సెప్టెంబర్ 9న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. రూ.675 కోట్ల తాజా షేర్లు, రూ.200 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు ఉండనున్నాయి. ధరల శ్రేణి రూ.241-254 కంపెనీ నిర్ణయించింది.

మణిపాల్ పేమెంట్ అండ్ ఐడెంటిటీ సొల్యూషన్స్ కూడా సెప్టెంబర్ 9న ఐపీఓకు వస్తోంది. రూ.805 కోట్ల నిధులను సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.322-339గా నిర్ణయించింది. ఇందులో రూ.320 కోట్ల తాజా షేర్లు, రూ.485 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు.

ఆర్సిల్ కంపెనీ రూ.733 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 9న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఒక్కో షేర్ ధర రూ.132-139గా నిర్ణయించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు.

ఎల్‌సీసీ ప్రాజెక్ట్స్ ఐపీఓ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. రూ.427 కోట్ల నిధులను సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.139-146గా కంపెనీ నిర్ణయించింది.

స్టీమ్‌హౌస్ ఇండియా రూ.414 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 9న ఐపీఓకు వస్తోంది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. ధరల శ్రేణి ఇంకా వెల్లడించలేదు.

వీగాలాండ్ డెవలపర్స్ కంపెనీ పబ్లిక్ ఇష్యూ సెప్టెంబర్ 10న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 15న సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. రూ.210 కోట్ల నిధులను ఐపీఓ నుంచి సమీకరించనుంది. ధరల శ్రేణి వెల్లడించాల్సి ఉంది.

# బ్యాంక్ అకౌంట్ లేకున్నా క్రెడిట్ కార్డు తీసుకోవచ్చా ? ఎవరికి జారీ చేస్తారు?

సార్/ మేడం మేం పలానా బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నాం. మీకు క్రెడిట్ కార్డ్ ఏమైనా కావాలా అని వారి రిప్రజెంటెటివ్స్ అడుగుతుంటారు. అయితే క్రెడిట్ కార్డు తీసుకోవడానికి బ్యాంకులో అకౌంట్ ఉండటం అవసరమా? అంటే తప్పనిసరిగా అదే బ్యాంకులో అకౌంట్ ఉన్న వ్యక్తికే క్రెడిట్ కార్డు ఇవ్వాలనే రూల్ ఉండదు. పలు బ్యాంకులు తమ వద్ద బ్యాంక్ అకౌంట్ లేని వారికి కూడా క్రెడిట్ కార్డులు జారీ చేస్తుంటాయి. నిపుణుల ప్రకారం, బ్యాంకులు ముందుగా దరఖాస్తుదారుడి ఆదాయం ఎంత, వారు ఏ పని చేస్తారు, క్రెడిట్ స్కోర్ ఎలా ఉంది. సమయానికి బిల్ పేమెంట్ చేయగలరా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తారు. ఈ విషయాల్లో క్లారిటీ వస్తే చాలు బ్యాంక్ అకౌంట్ లేకుండానే కూడా ఆ వ్యక్తికి క్రెడిట్ కార్డు జారీ చేస్తారు.

### ఎఫ్‌డీని చూసి క్రెడిట్ కార్డు జారీ

కొన్నిసార్లు ఒక వ్యక్తికి బ్యాంక్ అకౌంట్ కూడా ఉండదు. దాంతో వారికి క్రెడిట్ హిస్టరీ కూడా ఉండదు. అలాంటి సందర్భాల్లో కొన్ని బ్యాంకులు ఎఫ్‌డీ(ఫీఠ)కి బదులుగా కూడా క్రెడిట్ కార్డు జారీ చేస్తాయి. దీని ద్వారా ప్రజలకు మంచి క్రెడిట్ హిస్టరీ క్రియేట్ చేసుకునే అవకాశం లభిస్తుంది. అంటే వ్యక్తికి క్రెడిట్ కార్డు వస్తుంది. అక్కడి నుంచి ఆ వ్యక్తికి క్రెడిట్ హిస్టరీ ప్రారంభమవుతుంది.

### క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు ప్రక్రియ

క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసేటప్పుడు ఆధార్ కార్డు, పాన్ కార్డు, అడ్రస్ ప్రూఫ్, మీ ఆదాయానికి సంబంధించిన కొన్ని అవసరమైన డాక్యుమెంట్స్ సబ్మిట్ చేయాలి. అయితే ప్రతి బ్యాంక్‌కు వారికంటూ వేర్వేరు రూల్స్, కండీషన్స్ ఉంటాయని గుర్తుంచుకోండి. చాలాసార్లు ప్రీపెయిడ్ కార్డు, క్రెడిట్ కార్డుకు ప్రత్యామ్నాయం అని ప్రజల్లో అపోహ ఉంటుంది. కానీ అందులో నిజం కాదు. ప్రీపెయిడ్ కార్డులో మీరు మీ డబ్బును ముందుగానే లోడ్ చేసి ఖర్చు చేస్తారు.

### క్రెడిట్ కార్డు, ప్రీపెయిడ్ కార్డుకు మధ్య వ్యత్యాసం ఏమిటి?

క్రెడిట్ కార్డు, ప్రీపెయిడ్ కార్డు 2 వేర్వేరు రకాల కార్డులు అని గ్రహించాలి. బిల్లులు సకాలంలో చెల్లిస్తూ క్రెడిట్ కార్డును సరిగ్గా ఉపయోగిస్తే మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపడవచ్చు. అయితే ప్రీపెయిడ్ కార్డు వినియోగం క్రెడిట్ స్కోర్‌పై ఎలాంటి ప్రభావం చూపదు. ప్రీపెయిడ్ కార్డు




అంటే ముందుగానే మనీ జమ చేసే కార్డు. వినియోగదారు కార్డులో ఉన్న మొత్తాన్ని తమ అవసరాలకు తగ్గట్లుగా ఖర్చు చేయవచ్చు. క్రెడిట్ కార్డును మీ వద్ద నగదు లేకపోయినా అందులో ఉన్న లిమిట్ వరకు షాపింగ్ చేయవచ్చు. బిల్లులు పే చేసే వీలుంటుంది. అందువల్ల ప్రీపెయిడ్ కార్డును క్రెడిట్ కార్డుగా భావించవద్దు.

### క్రెడిట్ కార్డుతో జాగ్రత్త

క్రెడిట్ కార్డును బాగా ఆలోచించి, జాగ్రత్తగా అవసరం ఉన్నప్పుడు మాత్రమే ఉపయోగించాలి. ఎంత ఖర్చు చేస్తారో, దాని బిల్ సైకిల్ సమయానికి తిరిగి చెల్లించాలి. సరిగ్గా ఉపయోగిస్తే క్రెడిట్ కార్డు అవసరమైన సమయంలో మిమ్మల్ని ఆదుకుంటుంది. క్రెడిట్ కార్డు తీసుకునే ముందు దాని వడ్డీ రేటు, వార్షిక ఫీజు, లేట్ ఫీజుతో పాటు ఇతర అన్ని ఛార్జీల గురించి పూర్తిగా తెలుసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# ఆ ఒక్క విజయం.. పాక్ క్రికెట్ పతనం ప్రారంభం!

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభానికి ఆ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ యూసుఫ్ ఒక విచిత్రమైన కారణాన్ని చూపాడు. దుబాయ్‌లో జరిగిన 2021 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ (౨20 ఔజ 2021)లో భారత్‌పై పాకిస్థాన్ 10 వికెట్ల తేడాతో గెలిచిన తర్వాత తమ జట్టు పతనం మొదలైందని అభిప్రాయపడ్డాడు. ఆ విజయం తర్వాత కొంతమంది ఆటగాళ్లు తాము ఏదో గొప్ప విజయం సాధించామని విర్రవీగారని, కెప్టెన్సీ కోసం నెలకొన్న పోటీ డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలను సృష్టించిందని పేర్కొన్నాడు.

“2021లో భారత్‌పై మేం గెలిచాం. ఆ మ్యాచ్ మాకు చాలా నష్టం కలిగించింది. ఎందుకంటే ఆ విజయం తర్వాత, తాము ఏదో గొప్ప విజయాన్ని సాధించామని కొందరు ఆటగాళ్లు భావించడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ఏం చేయాలో వారికి అర్థం కాలేదు. మంచి ప్రదర్శన చేస్తున్నప్పుడు వినయంగా ఉండాలి. అహంకారంతో ప్రవర్తిస్తూ అగౌరవంగా వ్యవహరిస్తే సమస్యలు వస్తాయి. పాకిస్థాన్ క్రికెట్‌లో అటువంటి సమస్యలు చాలానే తలెత్తాయి. జట్టులోని ప్రతి ఒక్కరూ కెప్టెన్ కావాలని ప్రయత్నించారు. దాని పర్యవసానాలు ఇప్పటికీ పాకిస్థాన్ క్రికెట్‌కు నష్టం కలిగిస్తున్నాయి. భారత్‌పై విజయం తర్వాత వన్డే, టీ20 ప్రపంచ కప్‌లు, ఆసియా కప్‌లు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ చెత్త ప్రదర్శన చేసింది. జట్టు నుంచి మంచి ఫలితాలు రాబట్టడానికి పీసీబీ ఎన్నో ప్రయత్నాలు చేసింది. కెప్టెన్లు, కోచ్‌లు, సహాయక సిబ్బందిని మార్చింది. అయినా ఏ




ఆటగాడూ ముందుకు వచ్చి బాధ్యత తీసుకోలేదు” అని మహ్మద్ యూసుఫ్ పేర్కొన్నాడు.

2021 టీ20 ప్రపంచ కప్‌లో టీమ్‌ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో 152 పరుగుల లక్ష్యాన్ని పాక్ ఒక్క వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఓపెనర్లు బాబర్ అజామ్ (68లి), మహ్మద్ రిజ్వాన్ (79లి) నాటౌట్‌గా నిలిచి జట్టుకు ఘన విజయం అందించిన విషయం తెలిసిందే. పొట్టి వరల్డ్ కప్ చరిత్రలో భారత్‌పై పాక్ గెలవడం అదే మొదటిసారి. ఇక, మహిళల క్రికెట్లో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్‌పై తిరుగులేని ఆధిపత్యం చలాయిస్తున్న భారత జట్టు.. ఆసియా కప్‌లోనూ పైచేయి సాధించింది. శనివారం గ్రూప్-ఎలో తన చివరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది.

## మా అక్కలు ప్లాన్ చేస్తే మేము ఆచరిస్తాం’

మహిళల ఆసియా కప్ 2026లో భారత మహిళా క్రికెటర్ శ్రీ చరణి తన ప్రదర్శనతో అదరగొడుతుంది. శనివారం పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లు వేసిన శ్రీ చరణి కేవలం ఏడు పరుగులు మాత్రమే ఇచ్చి మూడు కీలక వికెట్లు తీసింది. మ్యాచ్‌లో చేసిన ప్రదర్శనకు గానూ శ్రీ చరణి ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ అవార్డు దక్కించుకుంది. అవార్డు తీసుకున్న అనంతరం శ్రీ చరణి మాట్లాడింది. ‘నా ప్రదర్శన పట్ల సంతృప్తిగా ఉన్నా. మహిళల క్రికెట్ ఆడుతూ దేశానికి సేవ చేయడం గొప్ప విషయంగా భావిస్తున్నా. అయితే ప్రతీ మ్యాచ్‌కు జట్టులోని స్పిన్నర్లమంతా ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకుంటాం. నాతో పాటు ప్రేమ రావత్, దీప్తి శర్మ, రాధా యాదవ్ కలిసి మ్యాచ్‌లో ఎలా బౌలింగ్ చేయాలనేది చర్చించుకుంటాం. దీప్తి, రాధా దీదీలు చెప్పే ప్రతి సలహాను మైదానంలో అమలు చేయడానికి ప్రయత్నిస్తాం. 50 వికెట్ల మార్క్‌కు ఒక్క వికెట్ దూరంలోఏ ఉన్నప్పటికీ, వాటిని నేను పట్టించుకోను. బౌలింగ్‌పైనే నా



దృష్టంతా పెట్టాలనుకుంటున్నా. ఇక నాతో పాటు బౌలింగ్‌లో వికెట్లు తీసిన ప్రేమ రావత్‌కు కూడా మంచి భవిష్యత్తు ఉంది. ఆమెది సహజమైన ప్రతిభ. ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్ అన్నీ సమానంగా ఉంటాయి. బౌలర్లకు సహకరించే వికెట్‌పై సుమారు 120 పరుగులు అనేది మంచి స్కోరు కింద లెక్కే. ఇకపై కూడా నా ప్రదర్శనను ఇలాగే కొనసాగించాలనుకుంటున్నా’ అని చెప్పుకొచ్చింది. మ్యాచ్ విషయానికొస్తే పాకిస్తాన్‌పై భారత మహిళల జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 18.1 ఓవర్లలో 55 పరుగులకు ఆలౌటైంది.

# స్పోర్ట్స్

## పట్టువదలని విక్రమార్కులు.. తొలిసారి చైనా మాస్టర్స్ విజేతగా సాత్విక్ జోడీ..!





భారత డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టి ఖాతాలో మరో టైటిల్ చేరింది. చైనా మాస్టర్స్(జష్ట్రఅఖు మీఖరవతీం) సెమీస్‌లో సంచలన విజయంతో ఫైనల్ చేరిన ఈ జోడీ.. ఆఖరి పోరులో చైనా జంటను చిత్తు చేసింది. ఆదివారం జరిగిన ఫైనల్లో హే జీ టింగ్ -- రెన్ గ్జియాంగ్‌పై అద్భుతం విజయంతో విజేతగా నిలిచింది సాత్విక్ -- చిరాగ్ జంట. తొలి సెట్ కోల్పోయినా ఆత్మవిశ్వాసం కోల్పోకని భారత జోడీ వరసగా రెండు సెట్లలో గెలుపొందింది. దాంతో.. చైనా షట్లర్లకు నిరాశే మిగిలింది.

చైనా మాస్టర్స్‌లో సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టి ద్వయం ఛాంపియన్‌గా నిలిచింది. పురుషుల డబుల్స్‌లో అంచనాలు అందుకుంటూ ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జంట ధాటికి చైనా షట్లర్లు చేతులెత్తేశారు. తొలి సెట్‌ను 11-21తో కోల్పోయిన సాత్విక్ జోడీ ఒత్తిడికి లోనవ్వలేదు. రెండో సెట్‌లో గొప్పగా ఆడి హే జీ టింగ్ -- రెన్ గ్జియాంగ్‌కు 21-13తో షాకిచ్చింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ భారత ద్వయం చెలరేగింది. ఫలితంగా 21-17తో సెట్‌ను గెలుపొందడంతో పాటు టైటిల్‌నూ సొంతం చేసుకుందీ స్టార్ జోడీ. గతంలో రెండుసార్లు(2023, 2025) ఈ టోర్నీలో రన్నరప్‌గా నిలిచిన సాత్విక్ చిరాగ్ .. ఈసారి తమ కలను సాకారం చేసుకుంటూ విజేతగా నిలిచారు. మొత్తంగా ఈసీజన్‌లో వీరికి ఇది రెండో టైటిల్. ఈమధ్యే ఈ జంట సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టైటిల్‌ను గెలిచింది.



# అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది

గత ఏడాది 'ఓజీ' చిత్రంతో తెలుగులో మంచి విజయాన్ని దక్కించుకుంది తమిళ సొగసరి ప్రియాంక మోహన్. తాజాగా ఈ భామ తమిళంలో మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. శింబు 'అరసన్' చిత్రంలో ఆమె కథానాయికగా ఎంపికైంది. ఈ విషయాన్ని ఓ అవార్డు వేడుకలో వెల్లడించింది ప్రియాంక మోహన్. వెట్రిమారన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల ప్రియాంక మోహన్ ఆనందం వ్యక్తం చేసింది. 'వెట్రిమారన్ మేకింగ్‌స్టైల్ నాకు చాలా ఇష్టం. ఆయన ఎంచుకునే కథలు కూడా వాస్తవికతను ప్రతిబింబిస్తాయి. 'అరసన్'లో నా పాత్ర మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుంది. అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమా కోసం నేను నార్త్ చెన్నై తాలూకు యాసను నేర్చుకున్నా' అని చెప్పింది ప్రియాంక మోహన్. 'అరసన్' చిత్రంలో విజయ్ సేతుపతి, ఆండ్రియా జెరేమియా, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్ని పోషిస్తున్నారు.



# గన్స్‌కి గట్స్ ఉండాలి!

అగ్ర హీరో బాలకృష్ణ నటిస్తున్న 111వ చిత్రానికి 'దాదా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 24న ప్రేక్షకుల ముందుకురానుంది. శనివారం టైటిల్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ మాస్ అవతారంలో గ్యాంగ్‌స్టర్ వైబ్‌తో కనిపిస్తున్నారు. 'నాకు గురిపెట్టడానికి ఒంట్లో పొగరు, వేలికి ట్రిగ్గర్ ఉంటే సరిపోదు. బుల్లెట్స్‌కి బలుపు, గన్స్‌కి గట్స్ ఉండాలి' అంటూ బాలకృష్ణ చెప్పిన సంభాషణ ఆకట్టుకునేలా ఉంది. మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, రచన-దర్శకత్వం: గోపీచంద్ మలినేని.



## మన ప్యానెల్‌దే విజయం

తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి (2026) అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఎన్నికల్లో మన ప్యానెల్, ప్రోగ్రెసివ్ ప్యానెల్ పోటీ పడ్డాయి. మన ప్యానెల్ నుంచి సి.కల్యాణ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా చదలవాడ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా మోహన్ వడ్లపట్ల, దామోదర ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా అమ్మిరాజు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఎంపికయ్యారు.ప్రపంచ పటాలు పరిశీలించండి ఏషియన్ సునీల్, మోహన్‌గౌడ్, మైత్రీ రవి, నిరంజన్ రెడ్డి, డి.ఎస్.రావు, పద్మిని, శివలెంకకృష్ణ ప్రసాద్, దానయ్య, వంశీ నందిపాటి, పల్లి కేశవరావు, శ్రీనివాసరావు, పుల్లారావు, బాపిరాజు, ఆర్.కె.గౌడ్, నయీం కార్యవర్గ సభ్యులుగా గెలుపొందారు. ఈ ఎన్నిల్లో మన ప్యానెల్ నుంచి అత్యధిక మంది సభ్యులు విజయం సాధించారు. కార్యదర్శి పదవి అంశంపై కోర్టు కేసు నడుస్తున్నది. ఈ నేపథ్యంలో ఆ ఫలితాన్ని సీల్డ్ కవర్‌లో కోర్టుకు అప్పగించనున్నారు. ఈ నెల 8వ తేదీన కార్యదర్శి ఎన్నికల ఫలితాన్ని వెల్లడించనున్నారు.

## ఎన్టీఆర్ సినిమాలో అదిరిపోయే స్పెషల్ సాంగ్.. భారీ సెట్‌లో ఇద్దరు హీరోయిన్లతో మాస్ ట్రీట్!





యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. 'డ్రాగన్' లేదా 'బ్రూస్ లీ' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమా ఇప్పటికే భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి సినిమాలతో తనదైన యాక్షన్ బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌ను ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతోంది. సినిమా కోసం ఓ భారీ స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలతో పాటు భారీ విజువల్స్‌కు కూడా ప్రత్యేక స్థానం ఉంటుంది. అదే తరహాలో ఎన్టీఆర్ సినిమాకు కూడా ఆయన స్పెషల్ సాంగ్‌ను భారీ స్థాయిలో డిజైన్ చేస్తున్నట్లు టాక్.ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. పాటలో కనిపించే విజువల్స్ ప్రేక్షకులకు థియేటర్‌లో మాస్ ట్రీట్ ఇచ్చే విధంగా ఉండబోతున్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.సినిమా కథ, యాక్షన్‌తో పాటు ఈ పాట కూడా హైలైట్‌గా నిలిచేలా ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

# ఘనంగా 'మండాడి' ప్రీ రిలీజ్ ఈవెంట్..

## సినిమాపై హైప్ పెంచేసిన చిత్ర యూనిట్!




తమిళ వర్సటైల్ నటుడు సూరి, టాలీవుడ్ ట్రెండ్ సెట్టింగ్ యంగ్ హీరో సుహాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక మరియు విభిన్నమైన ఇంటెన్స్ యాక్షన్ డ్రామా 'మండాడి'. ప్రముఖ నిర్మాత ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ మతిమారన్ పుగళేంది ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. బోట్ రేసింగ్ ప్రధానాంశంగా, ఎవ్వరూ చూడని సరికొత్త సముద్రపు నేపథ్యంలో అత్యంత రిస్క్‌తో కూడిన ఛాలెంజింగ్ పరిస్థితులలో ఈ సినిమాను రూపొందించారు. ఇందులో టాలెంటెడ్ నటి మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో ప్రేక్షకులను అలరించనున్నారు. సెప్టెంబర్ 10న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో, చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ ముఖ్య అతిథిగా విచ్చేసి సినిమా పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్‌పై ప్రశంసలు కురిపిస్తూ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.నగర పర్యటనలను అన్వేషించండి ఈ వేడుకలో హీరో సుహాస్ మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను దాటుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నానని భావోద్వేగంగా పంచుకున్నారు. ఈ రోజు గురువారపు పండుగ రోజున తన ఉపాధ్యాయులు తన ముందే ఉండటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ చిత్రంలో మహిమ, రవీంద్ర విజయ్, సూరిల అభినయం సినిమాకు ప్రధాన ప్రాణంగా నిలుస్తాయని, ఇదొక వినూత్న థియేట్రికల్ అనుభూతిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళ నటుడు సూరి తనదైన శైలిలో మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే తను అనర్గళంగా తెలుగు మాట్లాడటానికి ప్రయత్నిస్తానని చెప్పి అందరినీ నవ్వించారు. సుహాస్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో తృప్తినిచ్చిందని, బోట్ రేసింగ్ మరియు యాక్షన్ ఎపిసోడ్స్ ఆడియన్స్‌కు సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న ఇతర నటినటులు, సాంకేతిక నిపుణులు మాట్లాడుతూ.. సముద్రపు అలల మధ్య, ప్రాణాలకు తెగించి ఈ సినిమాను ఎంతో కష్టపడి షూట్ చేశామని తెలిపారు. ముఖ్యంగా మైత్రి మూవీ మేకర్స్ అధినేత నవీన్ తమకు అందించిన అనూహ్య సహకారాన్ని, ఓటీటీ డీల్స్‌లో ఆయన చేసిన మేలును ప్రొడ్యూసర్ ఎల్రెడ్ కుమార్ కృతజ్ఞతాపూర్వకంగా గుర్తుచేసుకున్నారు. ఈ ఈవెంట్‌కు స్పెషల్ గెస్ట్‌గా విచ్చేసిన ప్రముఖ డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ.. 'మండాడి' చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశాలు, రషెస్ చూసినప్పుడే ఈ సినిమా ఘనవిజయం సాధించడం ఖాయమని ఫిక్స్ అయ్యానని, భవిష్యత్తులో ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు దక్కుతాయని జోస్యం చెప్పారు. మరో అతిథిగా విచ్చేసిన హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. సముద్రంలో బోట్ షాట్స్ తీయడంలోని కష్టాలను ప్రస్తావిస్తూ, సినిమా మొత్తం సముద్రంలోనే తెరకెక్కించడం సాహసోపేతమని, ఇందుకు యూనిట్ అంకితభావాన్ని కొనియాడాలని అన్నారు. మొత్తానికి, విభిన్నమైన కథాంశంతో, పవర్‌ఫుల్ యాక్షన్ ఎమోషన్స్‌తో, బోట్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌తో రాబోతున్న 'మండాడి' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512